THE JAMPETA CO-OPERATIVE URBAN BANK LIMITED, NO. 46/B

RAJAMAHENDRAVARAM
Ph : 2444083

THE THIRD SCHEDULE (SEE SECTION-29)

Form A
Form of Balance Sheet
Balance Sheet of The Jampeta Co-operative Urban Bank Ltd
Balance Sheet as on 31st March 2024.

(000's omitted)

Particulars	Schedule No.	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
Capital & Liabilities			
Share Capital	1	83,699.50	76,042.70
Reserves And Surplus	2	289,077.18	255,869.65
Deposits	3	4,256,129.76	3,820,411.83
Borrowings	4	-	-
Other Liabilities & Provisions	5	73,467.37	1,530,593.42
Total		**4,702,373.81**	**5,682,917.60**
Assets			
Cash and Balances with Reserve Bank of India	6	57,734.73	31,751.77
Balance With Banks And Money At Call And Short Notice	7	846,666.10	652,128.91
Investments	8	1,148,212.27	1,147,803.01
Advances	9	2,572,323.01	2,328,102.20
Fixed Assets	10	23,938.25	22,205.98
Other Assets	11	53,499.45	1,500,925.73
Total		**4,702,373.81**	**5,682,917.60**
Contingent Liabilities	12	3,522.44	-

SCHEDULES FOR BALANCE SHEET
Schedule 1 - Capital

000'S Omitted

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	Authorised Capital		
	20,00,000 Shares Of Rs.100/-Each	200,000.00	100,000.00
II	Issued, Subscribed, and Paidup Capital	83,699.50	76,042.70
	7,60,427 Shares Of Rs.100/-Each (Previous Year) 8,36,995 Shares Of Rs.100/-Each (Current Year)		
	TOTAL	83,699.50	76,042.70

Schedule 2 - Reserves & Surplus

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	**Statutory Reserve**	107,587.20	94,419.40
	Opening Balance	94,419.39	73,130.65
	Additions during the year	13,167.80	21,288.75
	Deductions During the year	-	-
II	**Capital Reserve**	-	-
	Opening Balance	-	-
	Additions during the year	-	-
	Deductions During the year	-	-
III	**Share Premium**	-	-
	Opening Balance	-	-
	Additions during the year	-	-
	Deductions During the year	-	-
IV	**Revenue and Other Reserves**	143,170.86	113,818.42
	Opening Balance	113,818.42	82,083.19
	Additions during the year	29,462.81	31,809.93
	Deductions During the year	110.38	74.70
V	**Balance of Profit and Loss Account**	38,319.12	47,631.83
	TOTAL	289,077.18	255,869.65

Schedule 3 - Deposits

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
A. I	Demand Deposits	4,591.91	6,839.31
	(i) From Banks		
	(ii) From others	4,591.91	6,839.31
II	Savings	421,551.79	416,752.08
III	Term Deposits	3,829,986.06	3,396,820.44
	(i) From Banks	-	-
	(ii) From others	3,829,986.06	3,396,820.44
	TOTAL	4,256,129.76	3,820,411.83
B.	(i) Deposits of branches in India	4,256,129.76	3,820,411.83
	(ii) Deposits of branches outside India		
	TOTAL	4,256,129.76	3,820,411.83

Schedule 4 - Borrowings

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I.	Borrowings in India	-	-
	(a) Reserve Bank of India	-	-
	(b)Other Banks	-	-
	(c) Other institutions and agencies	-	-
II.	Borrowings Outside India	-	-
	Total (I and II)	-	-

Secured borrowings included in I and II above Rs. Nil

Schedule 5 - Other Liabilities & Provisions

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	Bills payable	-	-
II	Inter-office adjustments (net)	-	1,457,411.28
III	Interests accrued	-	-
IV	Others (Including provisions)	73,467.37	73,182.15
	TOTAL	73,467.37	1,530,593.42

Schedule 6 - Cash and Balances with Reserve Bank of India

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	**Cash in hand (Including foreign currency notes)**	57,734.73	31,751.77
II	**Balance with Reserve Bank of India**		
	(i) in Current Account	-	-
	(ii) in other Accounts	-	-
	(a) With banks	-	-
	(b) With other institutions	-	-
	TOTAL	57,734.73	31,751.77

Schedule 7 - Balances with banks and Money at Call and short Notice

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	**In India**		
	(i) Balances with banks		
	(a) In Current Accounts	174,418.50	179,392.67
	(b) In Other Deposit Accounts	672,247.60	472,736.24
	(ii) Money at call and short notice	-	-
	(a) with Banks	-	-
	(b)With Other institutions		
	Total (i and ii)	846,666.10	652,128.91
II	**Outside India**		
	(i) in Current Accounts	-	-
	(ii) in Other Deposit Accounts	-	-
	(iii) Money at call and short notice	-	-
	Total (i,ii and iii)	-	-
	GRAND TOTAL(I+II)	846,666.10	652,128.91

Schedule 8 - Investments

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	**Investments in India in**		
	(i) Government Securities	1,148,204.67	1,147,795.41
	(ii) Other approved securities	-	-
	(iii) Shares	7.60	7.60
	(iv) Debentures and Bonds	-	-
	(v) Subsidiaries and/or joint ventures	-	-
	(vi) Others (to be specified)	-	-
	TOTAL	1,148,212.27	1,147,803.01
II	**Investments outside India in**		
	(i) Government securities (Including local authorities)	-	-
	(ii) Subsidiaries and/or joint ventures abroad	-	-
	(iii) Other investments (to be specified)	-	-
	TOTAL	-	-
	GRAND TOTAL(I+II)	1,148,212.27	1,147,803.01

Schedule 9 - Advances

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
A	(i) Bills purchased and discounted	-	-
	(ii) Cash credits, overdrafts and loans repayable on de	139,141.03	87,233.17
	(iii) Term loans	2,433,181.97	2,240,869.04
	TOTAL	2,572,323.01	2,328,102.20
B	(i) Secured by tangible assets	2,572,323.01	2,328,102.20
	(ii) Covered by Bank/Government Guarantees	-	-
	(iii) Unsecured	-	-
	TOTAL	2,572,323.01	2,328,102.20
C.I	**Advances in India**		
	(i) Priority sectors	1,720,553.56	1,571,414.21
	(ii) Public sector		
	(iii) Banks		
	(iv) Others	851,769.45	756,687.99
	TOTAL	2,572,323.01	2,328,102.20
C.II	**Advances Outside India**		
	(i) Due from banks	-	-
	(ii) Due from others	-	-
	(a) Bills purchased and discounted	-	-
	(b) Syndicated loans	-	-
	(c) Others	-	-
	TOTAL	-	-
	GRAND TOTAL	2,572,323.01	2,328,102.20

Schedule 10 - Fixed Assets

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	**Premises**	5,830.41	5,977.49
	At cost as on 31st March of the preceding year	9,124.55	9,099.00
	Additions during the year	89.06	25.55
	Deductions during the year	0.55	-
	Depreciation to date	3,382.65	3,147.06
II	**Other Fixed Assets (including furniture and fixtures)**	18,107.84	16,228.49
	At cost as on 31st March of the preceding year	48,889.86	46,132.41
	Additions during the year	6,309.46	2,771.49
	Deductions during the year	476.82	14.04
	Depreciation to date	36,614.66	32,661.37
	TOTAL (I+II)	23,938.25	22,205.98

Schedule 11 - Other Assets

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	Inter-office adjustment (net)	-	1,457,423.56
II	Interest accrued	17,302.59	16,272.09
III	Tax paid in advance/tax deducted at source	-	-
IV	Stationery and stamps	-	-
V	Non-banking assets acquired in satisfaction of claims	-	-
VI	Others*	36,196.86	27,230.08
	TOTAL	53,499.45	1,500,925.73

Schedule 12 - Contingent Liabilities

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	Claims against the bank not acknowledged as debts		
II	Liability for partly paid investments		
III	Liability on account of outstanding forward exchange contracts		
IV	Guarantees given on behalf of constituents		
	(a) In India		
	(b) Outside India		
V	Acceptances, endorsements and other obligations		
VI	Other items for which the bank is contingently liable	3,522.44	-
	TOTAL	3,522.44	-

Form B
Form of Profit and Loss Account for the year ended 31st March 2024

	Particulars	Schedule No.	Year Ended on 31-03-2024 (Current Year)	Year Ended on 31-03-2023 (Previous Year)
I	**Income**			
	Interest Earned	13	408,388.33	373,617.19
	Other Income	14	11,909.07	11,293.11
	Total		**420,297.40**	**384,910.30**
II	**Expenditure**			
	Interest Expended	15	292,014.39	253,391.09
	Operating Expenses	16	67,391.04	63,070.07
	Provisions and Contingencies	17	22,572.85	20,817.31
	Total		**381,978.28**	**337,278.47**
III	**Profit/Loss**			
	Net Profit/(Loss) For The Year		38,319.12	47,631.83
	Profit/(Loss) Brought Forward From P.Y		-	-
	GRAND TOTAL		**420,297.40**	**384,910.30**
IV	**Appropriations**			
	Transfer to Statutory Reserves		9,579.78	11,907.96
	Transfer to Other Reserves		19,212.58	27,220.07
	Transfer to Government/Proposed Dividend		9,526.76	8,503.81
	Balance carried over to Balance Sheet		-	-
	TOTAL		**38,319.12**	**47,631.83**

SCHEDULES FOR PROFIT & LOSS ACCOUNT
Schedule 13 - Interest Earned

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	Interest/discount on advance/bills	277,612.34	270,598.83
II	Income on investments	130,775.98	103,018.36
III	Interest on balances with Reserve Bank of India and other inter-bank funds	-	-
IV	Others	-	-
	TOTAL	408,388.33	373,617.19

Schedule 14 - Other Incomes

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	Commission, exchange and brokerage	0.04	0.90
II	Profit on sale of investments	-	68.80
	Less : Loss on sale of investments	-	-
III	Profit on revaluation of investments	-	-
	Less : Loss on revaluation of investments	-	-
IV	Profit on sale of land, buildings and other assets	-	-
	Less : Loss on sale of land, buildings and other assets	-	-
V	Profit on exchange transactions	-	-
	Less : Loss on exchange transactions	-	-
VII	Income earned by way of dividends etc. from subsidiaries/companies and/or joint ventures abroad/in India	-	-
VIII	Miscellaneous Income	11,909.03	11,223.40
	TOTAL	11,909.07	11,293.11

Schedule 15 - Interest Expended

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	Interest on Deposits	292,014.39	253,391.09
II	Interest on Reserve Bank of India/ Inter-back borrowings	-	-
III	Others	-	-
	TOTAL	292,014.39	253,391.09

Schedule 16 - Operating Expenses

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	Payments To And Provisions For Employees	26,193.06	23,377.48
II	Rent, Taxes And Lighting	4,388.37	3,962.22
III	Priniting & Stationary	1,015.58	844.01
IV	Advertiesment & Publicity	634.24	530.22
V	Depreciation On Bank'S Property	4,481.98	4,518.16
VI	Director'S Fees, Allowances And Expenses	1,725.00	978.00
VII	Auditor Fees & Expenses (Including Branch Auditors)	982.36	634.15
VIII	Law Charges	1.50	41.11
IX	Postages, Telegrams, Telephones, Etc.	1,019.64	820.41
X	Repairs & Maintainence	3,064.65	2,494.49
XI	Insurance	5,633.53	7,089.38
XII	Other Expenditure	18,251.14	17,780.45
	TOTAL	67,391.04	63,070.07

SCHEDULE 17 TOWARDS PROVISIONS & RESERVES

	Particulars	As on 31-03-2024 (Current Year)	As on 31-03-2023 (Previous Year)
I	Provisions for Standard Assets	1,007.77	138.21
II	Provision of NPA Principal	3,656.98	1,872.20
III	Staff Leave Encashment	981.95	48.68
IV	Staff Ex-gratia	1,998.60	1,925.64
V	Fixed Assets Written off	69.04	-
VI	Income Tax	14,858.52	16,832.58
	TOTAL	22,572.85	20,817.31

Statutory Auditors' Report for the Year Ended 31st March, 2024

(Under Section 31 of the Banking Regulation Act, 1949 and Rule 59 of Andhra Pradesh Co – operative Societies Rules).

To
The Members,
The Jampeta Co-operative Urban Bank Limited,
Rajamahendravaram.

Report on Financial Statements:

1. We have the accompanying financial statements of **THE JAMPETA CO-OPERATIVE URBAN BANK LIMITED, RAJAMAHENDRAVARAM** which comprise the Balance Sheet as at 31st March, 2024 and the statements of Profit& Loss account for the year then ended and a summary of significant accounting policies and explanatory information.

Management Responsibility for the Financial Statements:

2. Management is responsible for the preparation of the these financial statements in accordance with **Banking Regulation Act, 1949 and Andhra Pradesh Co-operative Societies Act, 1964** that give a true and fair view of the financial position, financial performance and cash flows of the Bank in accordance with the Accounting Standards issued by Institute of Chartered Accountants of India. This responsibility includes the design, implementation and maintenance of internal control relevant to the preparation of the financial statements that give a true and fair view and are free from material misstatement, whether due to fraud or error.

Auditor's Responsibility:

3. Our responsibility is to express an opinion on these financial statements based on our audit. We have conducted our audit in accordance with the Standards on Auditing issued by the Institute of Chartered Accountants of India. Those Standards require that we comply with ethical requirements and plan and perform the audit to obtain responsible assurance about whether the financial statements are free from material misstatements.
4. An audit involves performing procedures to obtain audit evidence about the amounts and disclosures in the financial statements. The procedures selected depend on the auditor's judgment, including the assessment of the risk of material misstatements of the financial statements, whether due to fraud or error. In making those risk assessments, auditor considers internal control relevant to the banking company's preparation and fair presentation of financial statements in order to design audit procedures that are appropriate in the circumstances. An audit also includes evaluation made by management, as well as evaluation of the overall preparation of the financial statements.
5. We believe that the audit evidence we have obtained is sufficient and appropriate to provide a basis for our opinion.

Opinion:

6. In our opinion and to the best of our information and accordance to the explanations given to us, the said accounts subject to significant accounting policies and notes on accounts forming part of accounts and our comments and observations contained in Audit Memorandum, given all the information as required byAndhra Pradesh Co-operative Societies Act, 1964, and rules made there under, in the manner so required, in conformity with the accounting principles generally accepted in India and gives a true and fair view:-
   I. In the case of Balance Sheet, of the State of Affairs of the Bank as on March 31, 2024;
   II. In the case of Profit and Loss Account of the Profit for year ended as on that date and

Report on Other Legal and Regulatory Requirements:

7. We report that:
   I. We have obtained all the information and explanations, which to the best of our knowledge and belief were necessary for the purpose of our audit;
   II. In our opinion, proper books of accounts as required by the Andhra Pradesh Co-operative Societies Act, 1964, Rule 59 of the Andhra Pradesh Co-operative Societies Rules, 1964 and Bye Law of the Bank have been kept by the Bank, so far as appears from our examination of those books and proper returns adequate for the purpose of audit have been received from the branches and offices of the Banks, not visited by us.
   III. To the best of our knowledge and belief and according to the information and explanations given to us, there is no material impropriety and irregularities in the expenditure or in realization of monies due to the Bank.
   IV. To the best of our information and explanations given to us, the transactions of the Bank, which have come to our notice have been within the competence of the Bank andare in compliance with RBI guidelines, as applicable to Co-operative Banks.
   V. The Balance Sheet and Profit & Loss Account are in agreement with the Books of Account maintained by the Bank.

Sd./-M/s. Subhash Soni& Associates
Chartered Accountants
FRN No. 007303c
Sambasiva Rao Gadamsetty
M.No.251198
UDIN: 24251198BJZZVA2418

Place : Rajamahendravaram
Date :13.06.2024

(Sd/-)M. Vijaya Pratap	(Sd/-) Bommana Jay Kumar	(Sd/-) Mahanthi Lakshmana Rao	(Sd/-) Palla Venkateswara Rao	(Sd/-) Sambasiva Rao Gadamsetty
Incharge Secretary/C.E.O.	Chairman	Director	Professional Director	Chartered Accountant

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : మండలంలో ఉన్న పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం కలుగునున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి ప్రమోద్ గురువారం తెలిపారు. 11కెవి నాగులపల్లి ఫీడర్ పై ఉన్న చెట్టు కొమ్మలు తొలగించే క్రమంలో ఎండపల్లి, నాగులపల్లి, రమణక్కపేట, నాగులపల్లి ఉప్పరగూడెం గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

అవినీతిపరులు నుంచి బ్యాంకును కాపాడుకుంటాం

- ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్‌లుగా సీపీఐ నుంచి ఇద్దరు నామినేషన్లు దాఖలు
- జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

విశాలాంధ్ర - రాజమండ్రి : ఆర్యాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరక్టర్ లుగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి , కుండ్రపు రాంబాబు , నగర కార్యదర్శి వి కొండలరావు లు గురువాంం రెండు నామినేషన్‌లు దాఖలు చేశారు . అంతక ముందు గోకవరం బస్ స్టాండ్ నుండి ప్రదర్శనగా వచ్చారు . ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ అవనీతికేసులు ఉండి బ్యాంకు లావాదేవీ లు ఆరోపణలు ఉన్న వ్యక్తి బ్యాంకు చైర్మన్‌గా ముందుకు రావడం బ్యాంకు చరిత్రలో మాయని మచ్చని మధు అన్నారు . ఈ బ్యాంకు సభ్యులు విజ్ఞతగా ఆలోచించి మచ్చ లేని వారిని పాలకమండిలిగా ఎన్నికోవాలని మధు కోరారు. ఈ కార్యక్రమంలో జట్ల లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, ఏఐవై ఫ్ జిల్లా కన్వీనర్ శీను వాస్, పార్టీ నగర కార్యవర్గ సభ్యులు నల్ల రామారావు , టి నాగేశ్వరావు , సీపీఐ జిల్లా సమితి సభ్యులు కీర్ల కృష్ణ , మహిళా సమాఖ్య నాయకురాలు కొండవతి జట్లసంఘము అధికారబాడీ సభ్యులు దేముడుబాబు, అప్పల నాయుడు, వెంకటరావు, సీపీఐ నాయకులు నాగబాబు , నాగేశ్వరావు ఏఐటీయుసి నాయకుడు కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమ నేత దేవా ముసలయ్య

- మంగాయమ్మల వర్ధంతి సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - అమలాపురం : దివంగత కమ్యూనిస్ట్ దేవ ముసలయ్య, మంగయమ్మల వర్ధంతి సభ శుక్రవారం ఉదయం 10గంటల నుంచి రాజోలు నియోజకవర్గ దిండి గ్రామంలో జరుగనున్నదని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గం సభ్యులు రాజోలు నియోజకవర్గ కార్యదర్శి దేవ రాజేంద్ర ప్రసాద్(డాడీ) తెలిపారు. సభను జయప్రదం చేయాలని కోరారు. దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగం కునారిల్లు తున్న నేటి తరుణంలో వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, రైతులు, లంక భూముల సాగు దారులు, వివిధ ఫార్మింగ్ సొసైటీలవారు, చేతి వృత్తిల వారికి మరీ ముఖ్యంగా మహిళలకు. పాలకులు రక్షణ కల్పించాలని కోరుతూ పెద్ద ఎత్తున కామ్రేడ్ దేవ ముసలయ్య-మంగాయమ్మలు నిర్వహించారు.ఈ ఉద్యమ నేపథ్యం, పోరాట పటిమ నేటి వ్యవసాయ రంగం ఉత్పత్తి ఉత్పాదకత సాధించిన ఘనతకు మహిళలకు వన గూరిన రాజ్యాంగ రక్షణకు భారత కిసాన్ మజ్దూర్ యూనియన్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం. అఖిల భారత కిసాన్ సభ, ఏపి రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు పోరాటాలు, చేసిన త్యాగాలు కారణం అని చెప్పడానికి గర్వకారణం. మన దేవ మంగాయమ్మ, దేవ ముసలయ్యలు లాంటి నాయకులు మన జిల్లాలో ఎందరో చేసిన త్యాగాలు, పోరాటాలు స్ఫూర్తికి ప్రతిరూపం మనం కావాలి. ఇటువంటి కార్యక్రమాలకు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సానుభూతి పరులు మరీ ముఖ్యంగా పార్టీ జిల్లా కార్యవర్గం సభ్యులు, సమితి సభ్యులు హాజరు కావాలని కోరారు.

నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన వివిధ నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిం చారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో గతంలో చేపట్టిన ఆర్బీకే, సచివాలయాలు, హెల్త్ క్లినిక్, డిజి టల్ లైబ్రరీ నిర్మాణాల పురోగతి అదేవిధంగా సీసీ డ్రైన్లు, సీసీ రోడ్ల పనుల వివరాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో జిల్లాలో చేపట్టిన పనులు ప్రస్తుతం ఏయే దశలలో ఉన్నాయో వివరాలు సేకరించి నివేదిక సిద్ధం చేయాలని అధికా రులను ఆదేశించారు. అదే విధంగా పిఠాపురం నియోజక వర్గానికి సంబంధించి వివిధ దశల్లో ఉన్న 11 డ్రైన్స్, 19 సీసీ రోడ్ల, 230 ప్రభుత్వ భవనాల పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరి తగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికా రులకు స్పష్టం చేశారు. కొత్త పనులకు సంబంధించిన ప్రతి పాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీంద్ర, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి జి శ్రీనివాసరావు, పెద్దాపురం డీఎల్డీవో కెఎన్వీ ప్రసాద్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగన్నాధపురం ప్రాంతానికి ప్రత్యేక నీటి ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

- సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సూచన
- కమిషనర్‌తో కలిసి అరట్లకట్ట సందర్శన

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జగన్నాధపురం ప్రాంత ప్రజలకు సమృద్ధిగా మంచినీరు అందించేందుకు ప్రత్యేక ప్రాజెక్ట్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు) అధికారులను కోరారు. గురువారం ఆయన కమిషనర్ జే వెంకటరావు, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి అరట్లకట్ట జలాశయాన్ని సందర్శించారు. అక్కడి నుంచి జగన్నాధపురం ప్రాంతానికి నేరుగా మంచినీటిని అందించేందుకు ఉన్న అవకాశాలు, ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ నేరుగా అరట్లకట్ట నుంచి మంచినీటి సరఫరా జరిగితే జగన్నాధపురం ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. విక్టోరియా వాటర్ వర్క్స్ నుంచి జరిగే మంచినీటి సరఫరాలోని లోపాలను అధిగమించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో ఉపకరిస్తుందన్నారు. త్వరలోనే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన కమిషనర్‌కు సూచించారు.

నగరపాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సూచన మేరకు త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. మహాలక్ష్మి నగర్ ప్రాంతంలో ఫిల్టరేషన్ ప్లాంట్ నిర్మించే ఉందని వివరించారు. జగన్నాధపురం ప్రాంతంలో ఉన్న 6 రిజర్వాయర్ల ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి సత్యకుమారి స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు ఉన్నారు.

నిల్వ నీటిని తొలగించండి : వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు) ప్రజలకు సూచించారు. గురువారం ఆయన కమిషనర్ జే వెంకటరావు ఇతర అధికారులతో కలిసి మహాలక్ష్మి నగర్ ప్రాంతాన్ని సందర్శించారు. కుండీల్లో నిలవ నీరు ఎప్పటికప్పుడు తొలగించు కోకపోతే దోమలు వృద్ధి చెంది డెంగీ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని ప్రజలను హెచ్చరించారు.

వాటర్ ట్యాంక్‌లకు ఎమ్మెల్యే సత్యప్రభ శంకుస్థాపన

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం టి.రాయవరంలో రూ.40 లక్షల, పి జగన్నాధపురంలో రూ.20 లక్షలతో నూతన వాటర్ ట్యాంకులుకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ జల జీవన్ మిషను ద్వారా ఇంటింటికీ సురక్షితమైన త్రాగు నీరు అందించడం కోసం మే ఈ వాటర్ ట్యాంకుల శంకుస్థాపన కార్యక్రమం చేసామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తట్టపర్తి సుబ్బారావు, ఆర్డబ్ల్యూఎస్ డిఇకే రాఘవేంద్రరావు, ఆర్డబ్ల్యూఎస్ జెఇ కెవి శ్రీరామ్, ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, జనసేన నాయకులు దాడి శేషారావు, బిజెపి నాయకులు సింగిలి దేవి సత్తిరాజు, ఊట వీరబాబు, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వ స్థాపనే ధ్యేయం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ స్థాపనే ధ్యేయంగా పాలన సాగుతోందని దీనికి అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం వద్ద తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం, కందిపప్పు విక్రయాలు శుక్రవారం ఆయన

ప్రారంభించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగిపోయిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో తక్కువ ధరకే బియ్యం, కందిపప్పు పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్రంలోనే తొలిగా తాడేపల్లిగూడెంలో ఈ విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తాడేపల్లిగూడెం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ వ్యాపారులకు తమ సహకారం అన్ని సమయాల్లో ఉంటుందని హామీ ఇచ్చారు. పేద ప్రజల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని తక్కువ ధరకే బియ్యం కందిపప్పు విక్రయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చాంబర్ ఆఫ్ కామర్స్ తాడేపల్లిగూడెం అధ్యక్షుడు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ పేర్కొన్నారు. రాష్ట్రంలో కందిపప్పు బియ్యం ధరలు పెరిగిన కారణంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కందిపప్పు బియ్యం విక్రయించేందుకు తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో దుకాణం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మరియు ఉమ్మడి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

23 రోజుకు చేరిన అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి కైకలూరు శాసన సభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు డొక్కా సీతమ్మ స్ఫూర్తితో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 23

రోజుకు చేరింది. గురువారం అన్నదాతగా బుజలపట్నం గ్రామానికి చెందిన ముదునూరి శ్రీహరి వర్మ యూత్ ఆధ్వర్యంలో సుమారు 400 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కైకలూరు నియోజకవర్గ జనసేన అధినేత కొల్లి వరప్రసాద్ (బాబీ), తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పులా రాజి మాట్లాడుతూ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ను అధికారంగా ప్రారంభించేంతవరకు తాము క్యాంటిన్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరిచేర్ల వినయ్ వర్మ, తోట లక్ష్మీ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడినాడ బాబు, ఘంటసాల చందు, పుప్పాల సూర్యప్రకాష్,అద్దంకి రమేష్ రాజు, రామాయణం కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి

విశాలాంధ్ర -భీమవరం: కృష్ణ బలిజ - పూసల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మికి కృష్ణ బలిజ సేవా సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, టీడీపి బిసి

సాధికారిత కమిటీ డైరెక్టర్ గంటా త్రిమూర్తులు వినతిపత్రాన్ని గురువారం అందచేశారు. ఈ సందర్భంగా గంట త్రిమూర్తులు మాట్లాడుతూ టిడిపికి ఎన్నో ఏళ్లుగా అంకితభావంతో పని చేస్తున్నానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని, కృష్ణ బలిజ - పూసల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పిస్తారని కోరుతున్నానని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గంటా నాగలక్ష్మి, మాజీ కౌన్సిలర్ ఎండి నౌషాద్, మద్దుల రాము, పామర్తి వెంకటరామయ్య, చెల్లబోయిన సుబ్బారావు, ఎద్దు ఏసు పాదం, నసీమా బేగం, యలమంచిలి శ్రీను, విన్నకోట వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో మరింత అభివృద్ధి

విశాలాంధ్ర -భీమవరం: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెలలోపే అమలు చేసి చూపించిందని, రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వంలో మరింత చూడబోతున్నామని ఎఎంసి మాజీ చైర్మన్లు కొల్ల నాగేశ్వరరావు, ఇందుకూరి రామలింగరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ ముదునూరి సూర్యనారా

యణ రాజు అన్నారు. పట్టణంలోని 34,35 వార్డులోని సచివాలయంకు యాస అనిల్, కొప్పినిడి బాబీ సౌజన్యంతో ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చిత్రపటాలను గురువారం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నది సుపరిపాలన అందించే ప్రభుత్వమని, ప్రజా ప్రభుత్వమని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని, నెలలోపే పెంచిన పింఛన్లు, ఉచిత ఇసుక, రైతు బజార్లో నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకే అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వీరవాసరం..జెడ్పిటిసి గుండా జయప్రకాష్ నాయుడు, జనసేన రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఉండపల్లి రమేష్ నాయుడు, పొత్తూరి బాపిరాజు, కోళ్ల సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్.ఆర్.డి.ఎస్. విద్యార్థికి నాలుగో ర్యాంకు

విశాలాంధ్ర -భీమవరం: తమ విద్యార్థికి ఎ.పి.పి.జి.సెట్-2024 తెలుగు విభాగంలో రాష్ట్ర స్థాయి నాలుగవ ర్యాంకు రావడం చాలా ఆనందంగా ఉందని ఆర్.ఆర్. డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి నాలుగవ ర్యాంకు

సాధించిన విద్యార్థి వాసా శివసాయి నాగమల్లయ్య కు గురువారం కళాశాలలో అభినదన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులను ఆల్ రౌండ్ ప్రతిభతో తీర్చిదిద్దుతున్న కళాశాల అధ్యాపకులను అభినందించారు. ఇప్పటికే తమ విద్యార్థులు అన్ని సెట్స్ లో ప్రతిభ కనబరిచారని, కళాశాలలోని మౌలిక సదుపాయాలు సద్వినియోగం చేసుకుని మరింత ముందుకు వెళ్లాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మి కాంతం, తెలుగు విభాగాధిపతి డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద స్వామి, డాక్టర్ పి.రాజశేఖర్, సత్యనారాయణ, జి.ఉమామహేశ్వరి, పి.అమూల్యరావు, ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్లో తక్కువ ధరలకే నిత్యావసరాలు

విశాలాంధ్ర-నరసాపురం : రైతుబజార్లలో సబ్సిడీ ధరలకు అందిస్తున్న కందిపప్పు, బియ్యం వంటి నిత్యావసర వస్తువులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు.

గురువారం నరసాపురం పట్టణం రైతు బజార్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సబ్సిడీ ధరలకు విక్రయిస్తున్న బియ్యం, కందిపప్పు స్టాల్‌ను ఎమ్మెల్యే నాయకర్ ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు ఉంచాలని, ధరల పెరుగుదలతో బాధపడుతున్న పేదలకు సబ్సిడీ ధరలకు అందిస్తున్న బియ్యం, కందిపప్పు వంటి నిత్యావసరాలు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అచ్యుత అంబరీష్, తహశీల్దార్ ఎస్ఎస్ఎస్ ప్రసాద్, ఎస్టేట్ ఆఫీసర్ అనూష, టిడిపి ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు టిడిపి, జనసేన,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

దోమల దండయాత్ర

- పట్టించుకోని అధికారులు, పాలకులు
- రోగాల బారిన ప్రజలు

విశాలాంధ్ర-వీరవాసరం: మండల కేంద్రం వీరవాసరంలో దోమలు దండయాత్ర చేస్తున్నాయి. పగలు ఈగల మోత, రాత్రి దోమల మోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రుళ్లే కాదు.. పగలు కూడా దోమలు దండయాత్ర చేస్తున్నాయి. పారిశుధ్య నిర్వహణ కోసం ఏటా ఖర్చు చేస్తున్నా ప్రయోజనం ఉండడం లేదు. అసలే వర్షాకాలం ఆపై పారిశుధ్యం క్షీణించడంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఫలితంగా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. వర్షాకాలం కావడంతో దోమల దాడి వల్ల అంటురోగాలు, జ్వరాలు ప్రజలను బెంబేలెత్తిస్తు వణికిస్తున్నాయి. దోమల దండయాత్రతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గ్రామాల్లో ఆయా ప్రాంతాల్లో అపరిశుభ్రతతో ఎక్కడికక్కడ పారిశుధ్యం అధ్వానంగా మారింది. పారిశుధ్య నివారణ చర్యలు తూతూమంత్రంగా జరుగుతుండటంతో ఎక్కడికక్కడ అపరిశుభ్రత తాండవిస్తోంది. ఏ వీధిలో చూసినా అపరిశుభ్రంగా ఉంటున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఆఫీసులకే పరిమితం అవుతున్నారు. వాతావరణంలో మార్పులు రాగానే దోమలు విజృంభించి ప్రజల ప్రాణాలు తీస్తున్నా అధికారుల్లో చలనం లేదు. దోమల దాడితో ప్రబలుతున్న అంటువ్యాధులు, జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు కిటకిటలాడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. గతంలో రోజువారీ పారిశుధ్య చర్యలతోపాటు వర్షాకాలం, శీతాకాలంలో దోమల నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించేవారు. డ్రెయినేజీల్లో దోమలు చేరకుండా, దోమల లార్వాలు పెరగకుండా కెమికల్ తిమోఫాస్ను స్ప్రే చేసేవారు. దీంతోపాటు ఆయిల్బాల్స్, గంబూషియా చేపలను మురుగునీటిలో వదిలేవారు. దీంతోపాటుగా మంచినీటిలో పెరిగే డెంగీ వ్యాధి కారక దోమల నివారణ కు ఇళ్లలో కూడా పారిశుధ్య చర్యలు నిర్వహించేవారు. ప్రస్తుతం ఇవన్నీ కనుమరుగైపోయాయి. ఇప్పటికైనా దోమల నివారణకు పంచాయతీ అధికారులు, పాలకులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉచిత ఇసుక పేదలకు వరం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన నూతన ఉచిత ఇసుక విధానం పేద ప్రజలకు ఎంతో వరం అని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ తెలిపారు. గత ప్రభుత్వంలో ఇసుక ధరలకు రెక్కలు రావడం వలన పేద ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి ముందుకు వచ్చేవారు కాదని అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి నెల రోజులు కాక మునుపే రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసం ఉచిత ఇసుకను ప్రవేశపెట్టడం హర్షించదగ్గ

విషయమని, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే అని వెంకటరమణ పేర్కొన్నారు.

18 ఏళ్ల తర్వాతే వివాహం చేసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : స్త్రీలకు 18 సంవత్సరాలు, పురుషులకు 21వ సంవత్సరం దాటిన తర్వాత మాత్రమే వివాహాలు జరుపుకోవాలని బయ్యనగూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి వి. సత్యనారాయణ పేర్కొన్నారు.ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా బయ్యనగూడెం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ

చిన్న వయసులో వివాహాలు జరుపుకోవడం వలన గర్భధారణ జరిగితే తల్లి బిడ్డ ఆరోగ్యం క్షీణిస్తుందని సరైన వయసులో వివాహాలు చేసుకోవాలని అన్నారు. కాన్పుకు కాన్పుకు మధ్య దూరం పాటించాలని, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు ఉచితంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్. సుబ్రహ్మణ్యం, పీహెచ్ఎన్. మేరీ గోల్డ్, సూపర్వైజర్. చాన్ భాష, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

పైలా దాస్‌ను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : బ్రాహ్మణులపై అసభ్యకర పదజాలాలతో, సోషల్ మీడియా ద్వారా పోస్టులు పెడుతున్న విజయనగరం జిల్లా పార్వతీపురంకి చెందిన పైలా దాస్ పై ప్రభుత్వం చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కొయ్యలగూడెం బ్రాహ్మణ సమాఖ్య డిమాండ్ చేసింది. గురువారం సమైక్య అధ్యక్షులు ఏవిఆర్జి మృత్యుంజయ

శర్మ(రామం) అధ్యక్షతన ఏర్పాటు చేసిన నిరసన కార్యక్ర మంలో బ్రాహ్మణ సమైక్య పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా సామాజిక మాధ్యమాల ద్వారా పైలాదాస్ మరికొందరు కలసి బ్రాహ్మణుల గురించి అర్చకుల గురించి, బ్రాహ్మణ స్త్రీల గురించి అనుచితంగా వ్యాఖ్యలు చేయడం తమను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అన్నారు. ముఖ్యంగా తమ స్త్రీలు అత్యంత అవమానంగా భావిస్తూ ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. శివ కేశవుల ఆరాధకుల మధ్య స్పర్ధలు పెట్టే విధంగా వ్యాఖ్యలు చేశారన్నారు. వైష్ణవులు, శైవులు గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం క్షోభకు గురి చేసింది అన్నారు. ఈ దుశ్చర్యను తాము ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖను పంపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మామిళ్ళపల్లి బద్రీనాథ్, అని పెద్ది రాధాకృష్ణమూర్తి, మామిళ్ళపల్లి చింతామణి, పొన్న శివరామకృష్ణ రమేష్, కోదాటి నాగమణి, వజుల సీతారాం బాబు, బొల్లాప్రగడ ప్రసాద్, పెద సనగంటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా క్షేమం ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - పెదవేగి: ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు, ప్రజా సేవకై నియా మకమైన ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడే టిడిపి జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తల అందరి ఉమ్మడి లక్ష్యం దెందులూరు నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన సేవలు, సంక్షేమం అందించటమేనని, ఆ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి



ఒక్కరూ కృషి చేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.పెదవేగి మండలం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో పెదవేగి మండల పరిధిలోని పలు గ్రామాల పంచాయితీ అధికారులు, టిడిపి జనసేన బిజెపి పార్టీల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, గ్రామ పార్టీల అధ్యక్షులతో జరిగిన సమీక్షా సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుదీర్ఘ కాలంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై గ్రామాల వారీగా సంబంధిత అధికారులు, నాయకులతో చర్చించారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది స్థానిక నాయకులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా, క్లస్టర్ ఇంచార్జీలు తాతా సత్యనారాయణ, మంచినేని శ్రీనివాస్, ఐనాల వెంకట నారాయణ సహా పలువురు యూనిట్ ఇంచర్జీలూ, గ్రామ పార్టీ అధ్యక్షులు, టిడిపి జనసేన బిజెపి నాయకులు, గ్రామ పంచాయితీల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - ముదినేపల్లి : మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఎఇ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పెదపాలపర్రు వద్ద విద్యుత్ లైన్ల క్రమబద్ధీకరణకు ముదినేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో కోదూరు , పేరూరు 11 కె.వి ఫీడర్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన టిడిపి నేతలు

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి పెన్మత్స త్రినాథ్ రాజు కు కేటాయించాలని లోకేష్‌కు విన్న వించారు. ఈ సంద ర్భంగా నాయకులు పార్టీకి కష్టపడిన వారికి పదవులు కేటాయిం

చాలని, కూటమి గెలుపునకు కృషి చేసిన వారికి నామినేటెడ్ పదవులు కేటాయించాలని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను కైకలూరు నియోజకవర్గం టిడిపి నాయకులు కలిసి విన్నవించారు. మంగళగిరి లోనే ఆయన నివాసంలో కలిసిన నేతలు నామినేట్ పదవుల్లో పార్టీ కోసం ముందు నుంచి కష్టపడి శ్రమించిన వారికి గుర్తింపు ఇవ్వాలని తెలియజేశారు. మంత్రి నారా లోకేష్ ను కలిసిన వారిలో పోలవరపు లక్ష్మీరాణి తదితరులు ఉన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం

విశాలాంధ్ర-నరసాపురం : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల అకడమిక్ అడ్వైజర్

ఆర్.వి. సుబ్బారావు మాట్లాడుతూ 1990 నుండి ప్రతి సంవత్సరం, ప్రపంచవ్యాప్తంగా జూలై 11ని ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారని, జనాభా పెరుగుదల, పర్యావరణ అభివృద్ధికి వారి సంబంధాలు, సంబంధిత సమస్యలపై ప్రపంచం తమ దృష్టిని కేంద్రీకరించడానికి ఈ రోజు ప్రయత్నిస్తుందన్నారు. ఈ. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, డీన్ డాక్టర్ గంధం శ్రీ రామకృష్ణ, హెచ్ ఆర్ డి డైరెక్టర్ డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు సన్మానం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వ్యవసాయ రంగంలో అనుభవజ్ఞులైన రైతులకు మండలంలో గవరవరం(వెంకయ్యపాలెం) గ్రామంలో సన్మాన కార్యక్రమాలు

నిర్వహించారు. ప్రభుత్వ,ప్రైవేటు, వర్తక వ్యాపారాల కు చెందిన వారికి మాత్రమే రిటైర్మెంట్ ఉండేది. వినూత్న రీతిలో 70 సంవత్సరాలు పైబడి అనుభవజ్ఞులైన 35 మంది అన్నదాత రైతులకు వ్యవసాయ శాఖ మండల అధికారి చెన్నకేశవులు, వర్జినియ పొగాకు వేలం కేంద్రం నిర్వాహకురాలు ఎం.గ్రేసీ మార్గరేట్ ఆధ్వర్యంలో మెమొంటోలు అందజేసి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం నుండి వ్యవసాయం చేస్తూ ఎంతోమందికి ఆకలి తీర్చిన వృద్ధ రైతులకు ఇటువంటి సన్మానాలు నిర్వహించడం స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

కాగుపాడులో ప్రపంచ జనాభా దినోత్సవం

విశాలాంధ్ర - ఉంగుటూరు : అధిక జనాభా అనేక అనర్థాలకు మూలం అని కాగుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనూష అన్నారు. గురువారం ఉంగుటూరు మండలం కాగుపాడు గ్రామంలో ప్రపంచ జనాభా దినోత్సవం జరిగింది. విద్యార్థులచే అవగాహన

ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక జనాభా వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈవో శ్రీనివాస్, పీహెచ్ఎన్ విశ్వాసికుమారి, హైస్కూలు ఉపాధ్యాయులు శీతాల సత్యనారాయణ, జయవర్ధన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. సందర్భంగా కళాశాల

అర్థశాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం మహిళా సాధికారిత విభాగం సంయుక్తంగా గణపురంలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల, గణపవరం విద్యార్థులకు భారత దేశ జనాభాకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు భారత దేశ జనాభా అనుకూలతలు ప్రతికూలతలు అనే అంశంపై వక్తృత్వ పోటీని నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. మధురాజు, డాక్టర్ సి. హెచ్. చైతన్య, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి. వెంకటరమణ, పి. భాస్కరరావు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు బజారులో సబ్సిడీపై నిత్యావసరాలు

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు మార్కెట్ యార్డులో ప్రజలపై భారం పడకుండా శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సబ్సిడీపై నిత్యవసర సరుకులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ పెరిగిన బియ్యం, కందిపప్పు నిత్యవ సర సరుకుల ధరలను తగ్గించి రైతు బజార్లు,హెూల్ సేల్ దుకాణాల ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కైకలూరు రైతు బజార్లో బయట మార్కెట్లో కిలో దేశి వాలి కందిపప్పు రూ. 181 ఉండగా రూ. 160కి, స్టీమ్డ్ బియ్యం బిపిటి / సోనా మసూరి మార్కెట్లో రూ.55.85 ఉండగా రూ.49 కి, బియ్యం పచ్చి బిపిటి / సోనా మసూరి బయట మార్కెట్లో రూ.52.40 ఉండగా రూ.48 కి ప్రభుత్వం అందిస్తుందని కామినేని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఎ నాయకులు, ప్రజా ప్రతినిధులు,రైస్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు,శ్యామల కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటిలో సీట్లు సాధించిన పెదతాడేపల్లి గురుకుల విద్యార్థులు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : పెదతాడేపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం విద్యార్థులు ట్రిబుల్ ఐటిలో ఇద్దరు విద్యార్థులు సీట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ బి.రాజారావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజారావు మాట్లాడుతూ గురువారం ప్రకటించిన ట్రిబుల్ ఐటి ఫలితాల్లో గురుకుల పాఠశాలకు

చెందిన బర్రె ప్రకాష్ పదవ తరగతిలో 577 మార్కులు సాధించడంతో నూజివీడు ట్రిబుల్ ఐటిలో సీటు లభించిందన్నారు. టేకు కుమార్ పదవ తరగతిలో 575 మార్కులు సాధించడంతో శ్రీకాకుళంలో ట్రిబుల్ ఐటిలో సీటు లభించిందన్నారు. తమ పాఠశాల నుంచి ఉన్నత సాంకేతిక విద్యకు ఎంపిక అవడం అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారంతో ఉన్నత ప్రమాణాలు కలిగిన సాంకేతిక కళాశాలకు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, డిసిఓ ఎస్.భారతి, ఎంఇఓలు హనుమ, జ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు.

ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండా

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : ప్రజా సమస్యలే తమ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని నన్నయ యూనివర్సిటీ నుంచి ఎన్ హెచ్ 16 అండర్ పాస్ వరకు వెళ్లే సిసి రోడ్డు నిర్మాణం, ఏరియా ఆసుపత్రి తూర్పు గేటు సిసి రోడ్, అగ్గిపెట్టెల కంపెనీ వద్ద సిసి రోడ్డు నిర్మాణాలకు శుక్రవారం ఎమ్మెల్యే భూమి

పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పది వేల మంది విద్యార్థులు గణేష్ నగర్ రహదారి గుండా రాకపోకలు సాగిస్తారన్నారని వారందరి ఆకాంక్ష మేరకు ఈ రహదారిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో కొంతమంది తమ పొలాల వద్దకు ఇక్కడ రహదారి నిర్మించాలని ప్రయత్నించారన్నారు. తాను మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలోనే ఈ రహదారిని మంజూరు చేయించామని గుర్తు చేశారు. తాను గతంలో మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలో అప్పుడే జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు సహకారంతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టే ప్రయత్నం చేసినా అప్పటికే ఎన్నికలు రావడంతో రోడ్డు నిర్మాణం నిలిచిపోయిందన్నారు. త్వరలోనే తాడేపల్లిగూడెంకు క్రికెట్ స్టేడియం మంజూరు కాబోతుందన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి, బీజేపీ నేత ఈతకోట తాతాజీ, శశి విద్యాసంస్థల అధినేత బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ మాట్లాడారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ దినేష్ శంకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి మురళీ కృష్ణ, కాళ్ళ గోపి, గురుజు సూరిబాబు, డిప్యూటీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్పారావుకు డాక్టరేట్

విశాలాంధ్ర -భీమవరం: పశ్చిమ గోదావరి జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారిగా పనిచేస్తున్న కె.సి. హెచ్.అప్పారావు ద్రావిడ విశ్వవిద్యాలయం కుప్పం నుండి "డాక్టరేట్" ను అందుకున్నారు. "తూర్పు గోదావరి జిల్లా వచన కవిత్వం-సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిశీలన" అన్న సిద్ధాంత గ్రంథం ను సమర్పించినందులకు గాను ఆయనకు ప్రొఫెసర్ డాక్టర్ ఎం. హరికృష్ణ పర్యవేక్షణలో ఈ అవార్డును ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయనను జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, కలెక్టరేట్ ఉద్యోగులు, జిల్లా అధికారులు, మీకోసం కార్యాలయ సిబ్బంది, తదితరులు అభినందనలు తెలిపారు.

రైతు బజారు దుకాణాలు పరిశీలించిన మంత్రి పార్థసారథి

విశాలాంధ్ర-నూజివీడు: నూజివీడు రైతుబజారులోని దుకాణాలను గురువారం రాష్ట్ర మంత్రి పార్థసారథి పరిశీలించి దుకాణదారుల ఇబ్బందులను అడిగి స్వయంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. దుకాణ యజమానులు మంత్రివర్యుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యల్లో ముఖ్యంగా శానిటేషన్ శుభ్రంగా

లేదని, రేకు షెడ్లు పాడైపోయి వర్షం కురిసి ఇబ్బంది పడుతున్నామని మరియు అద్దెలు కొంచెం తగ్గించాలని, టాయిలెట్స్ నిర్మించాలని కోరగా మంత్రి వెంటనే స్పందించి త్వరితగతిన సంబంధిత సమస్యలను పరిష్కరంచాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్కు ఆదేశించారు. రానున్న 6 మాసాల్లో మొత్తం ఇబ్బందులన్ని తొలగించి అధునాతనమైన రైతు బజారును నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో నూజివీడు ఆర్డీవో వై. భవానీశంకరి, డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్.రాజు, స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అందరూ మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-కామవరపుకోట: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడులో మహాత్మ జ్యోతి రావ్ పూలే ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులచే మొక్కలు నాటించడం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా స్కౌట్స్ ట్రైనింగ్ కమిషనర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు మాట్లాడుతూ

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అవసరాలు కోసం భూమి పెరగడం లేదు, కాబట్టి రానున్న ఉపద్రవాలు ఎదుర్కోవాలంటే మొక్కలు నాటి పెంచాలని తెలిపారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నేటి నుంచి గ్రామసభలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కౌలు రైతుల కార్డులు జారీపై శుక్రవారం నుండి ఈనెల 20వ తేదీ వరకు మండలంలో అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు తెలిపారు. గురువారం మండలంలో

రాజవరం గంగవరం గ్రామాలలో రైతు సేవ కేంద్రాల వద్ద సిసిఆర్సి కార్డుపైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతు సోదరులు తప్పనిసరిగా సిసిఆర్సి కార్డులు తీసుకోవాలని, ఈ కార్డు ద్వారా పంట రుణం పొందడంతో పాటు వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా అమలు చేయు పథకాలలో లబ్ది చేకూరుతుందని, వర్షాభావం వలన పంట నష్టాలు జరిగిన, క్రాప్ ఇన్సూరెన్స్ రావాలన్నా కౌలు రైతులకు ఈ కార్డు ఎంతో ఉపయోగపడుతుందని ఈ అవగాహన సదస్సులకు రైతులు తప్పనిసరిగా హాజరు కావాలని చెన్నకేశవులు తెలిపారు.

పేదల ప్రభుత్వం

విశాలాంధ్ర-తణుకు : పేదల పక్షాన నిలబడి ప్రజా పాలన అందించేదే తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం అని తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ప్రజలకు తక్కువ ధరలకు నిత్యావసరాలు

అందించాలనే ఉద్దేశ్యంతో ఏపీప్రభుత్వం నిర్ణయంతో పేద ప్రజలకు మేలు జరిగే విధంగా రైతుబజార్ లలో బియ్యం,కందిపప్పు తక్కువ ధరలకు అందించేలా పట్టణంలో స్టాల్స్ లను ఎమ్మెల్యే ఆరిమిల్లి గురువారం నాడు ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆరిమిల్లి మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి పేదలు ఇబ్బందులు పడినా పట్టించుకునే నాథుడే లేకపోయారని గుర్తుచేశారు.ఆ ఇబ్బందులను తొలగించుకునేందుకే చరిత్రలో లేని విధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ధరలు తగ్గించి పేదల పక్షాన నిలబడే ప్రభుత్వంగా చాటుకుంటామని ఆరిమిల్లి తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యక్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రి, నెల్లూరు నగరాలకు ఉబెర్ మోటో విస్తరణ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఉబెర్ ఈరోజు తమ ప్రసిద్ధ ద్విచక్ర వాహన సేవ, ఉబెర్ మోటోను రాజమండ్రి నెల్లూరు నగరాలకు విస్తరింపజేస్తున్నట్లు వెల్లడించింది, ఇది ఆంధ్ర ప్రదేశ్ అంతటా పట్టణ చైతన్యాన్ని మెరుగుపరచాలనే దాని నిబద్ధతను మరింత స్పష్టంగా వెల్లడిస్తుంది. ఉబెర్ మోటో ప్రయాణికులు ఉబెర్ యాప్ ద్వారా బైక్ రైడ్‌లను సౌకర్యవంతంగా బుక్ చేసుకోవచ్చు. ఇది అవసరమైన డ్రైవర్ మరియు బైక్ వివరాలను అందించడం , జీపీఎస్ ట్రాకింగ్‌తో భద్రతను నిర్ధారించడం, టూ-వే ఫీడ్‌బ్యాక్ , ట్రిప్ షేరింగ్ సామర్థ్యాల వంటి ఫీచర్లను అందజేస్తుంది. లభ్యత, యాక్సెసిబిలిటీపై బలమైన దృష్టితో, భద్రత, విశ్వసనీయత పట్ల పూర్తి నిబద్ధతతో ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఉబెర్ నిర్ధారిస్తుంది.

విస్తరణను గురించి ఉబెర్ ఇండియా, దక్షిణాసియా రీజినల్ బిజినెస్ ఆపరేషన్స్ హెడ్ అభిషేక్ పాధ్యే మాట్లాడుతూ , "భారతదేశంలోని టైర్ 2,3 నగరాల్లో మా కార్యకలాపాలను మరింతగా పెంచుకునే వ్యూహంలో భాగంగా రాజమండ్రి, నెల్లూరులో ఉబెర్ మోటో సేవలను అందుబాటులోకి తీసుకురావటం మాకు చాలా ఆనందంగా ఉంది. లక్షలాది మంది రైడర్‌లకు సరసమైన , సౌకర్యవంతమైన రవాణా పరిష్కారాలను అందించడం ద్వారా వృద్ధి అవకాశాలను అన్‌లాక్ చేయడంలో మా నిబద్ధతను ఈ విస్తరణ హైలైట్ చేస్తుంది. ఇది మా 'ఇండియా టు భారత్' వ్యూహానికి అనుగుణంగా డ్రైవర్లకు గణనీయమైన ఆదాయ మార్గాలను సృష్టించే మా ప్రయత్నాలను కూడా బలపరుస్తుంది" అని అన్నారు.

రాజమండ్రి, నెల్లూరులో ఉబెర్ మోటో సేవలను ప్రారంభించడంతో, ఆంధ్ర ప్రదేశ్‌లోని రైడర్‌లకు అందుబాటులో ఉన్న రవాణా ఎంపికల పోర్ట్‌ఫోలియోను ఉబెర్ మెరుగుపరుస్తుందని చెప్పారు.

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం
సీడీపీవో పూర్ణిమ

విశాలాంధ్ర - జగ్గంపేట : బాలికల చట్టాలపై మహిళలు అవగహన పరుచుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ సూచించారు. మహిళలు, బాలికల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ అధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద గురువారం నిర్వహించారు. బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో పూర్ణిమ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుఖ ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నవజాత శిశువుల సంరక్షణ, వ్యాధుల నివారణకు ప్రభుత్వం రూ.5 వేలు అందజేస్తుందన్నారు. స్కానింగ్ సెంటర్లలో అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించడం చట్టరీత్యా నేరమన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు భాగ్యలక్ష్మి సూపర్వైజర్ సునీత, ఎస్ అమ్మాజీ అంగన్వాడీ, వైద్యసిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

గైర్హాజరయితే కఠిన చర్యలు తప్పవు
ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

విశాలాంధ్ర - మామిడికుదురు : మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సర్వ సభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు గైర్హాజరు అయితే కఠిన చర్యలు తప్పవని పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. గురువారం మామిడికుదురు మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుసుమ వనజ కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని, సమస్యల పరిష్కారంలో ఇతర శాఖల అధికారులను, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. రానున్న రోజుల్లో రహదారుల అభివృద్ధికి మోక్షం కలుగుతుందని అన్నారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే జ్యోతుల పరామర్శ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మురారి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు గోరిజాల వెంకన్న దొర సోదరుడు గోరిజాలరాజు ఇటీవలే కరెంట్ షాక్ గురికావడంతో హాస్పటల్లో వైద్యం చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజు కజిన్ బ్రదర్ సుంకవిల్లి నారాయణరావు ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని, గండేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కంటిపూడి రామారావు తల్లి బంగారమ్మ ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని నీలాద్రి రావు పేట గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త నక్క ఎంకులు(సాంబశివ) ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, జెడ్ రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత్, సుంకవిల్లి రాజు, గోరిజాల వెంకన్న దొర, బొల్లంరెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశి, సుంకవిల్లి రమేష్, ఇప్పర్ల బాబి, వెంపాటి రాజు, ఇప్పర్ల సురేష్, పైలా వెంకన్న చిటికెల కన్నబాబు, కురుకూరి వీర వెంకట చౌదరి, కురుకూరి రమేష్, తంగేళ్ల అప్పారావు, నక్క కృష్ణ పాల్గొన్నారు.

వరి సబ్సిడీ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - తొండంగి : తుని నియోజకవర్గం తొండంగి మండలం గోపాలపట్నం గ్రామంలో రైతులకు ధాన్యం విత్తనాలు పంపిణీ చేశారు. గోపాలపట్నం మాజీ సర్పంచ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని ఇబ్బంది పడకుండా సబ్సిడీతో కూడిన వరి విత్తనాలను పంపిణీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు గోడే గంగాధర్ , తెలుగు దేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్వాక్రా యానిమేటర్ పై విచారణ

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరుకు చెందిన డ్వాక్రా యానిమేటర్ శిరోమణిపై వివిధ గ్రూపులకు చెందిన సభ్యులు ఇచ్చిన ఫిర్యాదులపై ఉన్నతాధికారులు స్పందించారు. బుధవారం స్త్రీ నిధి ఏటీఎం ప్రసన్నలక్ష్మి, ఉన్నతి డిపిఎం ఎం శామ్యూల్ ఆలమూరు వచ్చి విచారణ జరిపారు. శిరోమణి నిర్వహించే 59 గ్రూపులకు గాను 13 గ్రూపులకు సంబంధించి రూ 3.73 లక్షలను చెల్లించాల్సి ఉంటుందని నిర్ధారణ చేశారు. ఆ మొత్తాన్ని తాను జమచేస్తానని శిరోమణి అంగీకరించినట్లు అధికారులు తెలిపారు.

డయేరియాతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - సీతానగరం: డయేరియా చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. సీతానగరం గ్రామ పంచాయితీ పరిధిలో లంకూరులో తూర్పు గోదావరి జిల్లా ఉల్లికి పడేలా 16 డయేరియా కేసులు నమోదు అయిన సంగతి అందరికి తెలిసిందే. దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా, మండల స్థాయి అధికారులు అప్రమత్తం అయ్యి అనేక చర్యలు చేపట్టారు. అయితే డయేరియా బారిన పడిన భేదంపూడి జగన్నాథం వయస్సు 61 రాజమహేంద్రవరంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మురుగైన వైద్యం కోసం మండల వైద్యాధికారి సిఫార్సుతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కిడ్నీ సమస్య కూడా తలెత్తడంతో ప్రాణాలను విడిచారు. దీనితో గ్రామంలో ఒక్క సరిగా విషాద ఛాయలు నెలకొన్నాయి.

ప్రజా పాలనే లక్ష్యం
శాసనసభ్యులు బండారు సత్యానందరావు

విశాలాంధ్ర - కొత్తపేట : పేదల పక్షాన నిలబడి ప్రజా పాలన అందించేదే తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వం అని కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట, రావులపాలెం రైతు మార్కెట్ లలో తక్కువ ధరకి బియ్యం కంది పప్పు విక్రయించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం హయాంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి పేదలు ఇబ్బందులు పడినా పట్టించుకునే నాథుడే లేకపోయారని గుర్తు చేశారు. ఆ ఇబ్బందులను తొలగించుకునేందుకే చరిత్రలో లేని విధంగా కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించారని తెలి పారు. వారి ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం కందిపప్పు కిలో బయట మార్కెట్లో 181 రూపాయి ఉంటే 160 రూపాయలకు, 52.40 రూపాయలు ఉండే డిప్యూట సోనా 48 రూపాయలకు, 55.85 రూపాయలు ఉండే స్టీమ్డ్ బియ్యాన్ని 49 రూపాయ లకే అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ధరలు తగ్గించి పేదల పక్షాన నిలబడే ప్రభుత్వంగా చాటుకుంటామని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు, ఆకుల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాస్, చిలువురి సతీష్ రాజు, గుత్తు ల పట్టాభి రామయ్య, ధరణాల రామకృష్ణ మరియు కుట్టమి నాయకులు, కార్యక్తలు పాల్గొన్నారు.

ప్రజా ధనం వృథాయేనా...?
- నిర్మాణం పూర్తి కాని ప్రభుత్వ భవనాలు
- అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు

విశాలాంధ్ర - సీతానగరం: నిర్మాణం పూర్తి కాని ప్రభుత్వ భవనాల పరిస్థితి ఏమిటి? లక్షల రూపాయలు ప్రజా ధనం వృథా అయినట్లేనా. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో రైతు భరోసా, బల్క్ మిల్క్ సెంటర్లు, సచివాలయాలు, డిజిటల్ లైబ్రేరీల పేరుతో గత ప్రభుత్వం వివిధ భవనాలను నిర్మాణం చేపట్టిన సంగతి అందరికి తెలిసిందే. అయితే వీటిలో కొన్ని గ్రామాల్లో నేటికీ నిర్మాణం పూర్తి కాలేదు. దీనిలో హుండేశ్వరపురం గ్రామ పంచాయితీ పరిధిలో చిట్టా శ్రీరంగనాయకులు అనే రైతు తమ తల్లిదండ్రులు జ్ఞాపకార్థం 10 సెంట్ల తమ పూర్వ ఆర్జిత భూమిని రైతు భరోసా కేంద్రం నిర్మాణం కోసం ఉచితంగా ఇచ్చారు. అయితే తన ఆరోగ్య పరిస్థితి బాగోక పోవడంతో తనకు ఏదైనా ప్రమాదం జరగక ముందే తన తల్లిదండ్రుల పేర్లను భవనం పై చూడాలని తన కోరిక అని అన్నారు. దీనిపై కొంత కాలం క్రిందట సబ్ కలెక్టర్ కు సైతం అర్జీ సమర్పించి అన్నారు. కావున మారిన ప్రభుత్వంలోనైన తన కోరిక తీరేలా అధికారులు, నాయకులు చర్యలు తీసుకోవాలని తన ఆవేదనను వ్యక్తం చేశారు. అలాగే మిగిలిన గ్రామాల్లో ఉన్న భవనాలను సైతం ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించి ప్రజా ధనం వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జనాభా నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి : డాక్టర్ చప్పిడి

విశాలాంధ్ర - కాకినాడ : గొల్లపాలెం శ్రీ కాకతీయ కళాశాల వద్ద వరల్డ్ పాపులేషన్ డే సందర్భంగా అలయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపాలెం లీలా కళ్యాణి సాధన క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు అల్లై సలాది పుష్పవతి అధ్యక్షతన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అల్లై వనుం శ్రీనివాసరావు, విశిష్ట అతిథిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మెంబర్షిప్ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి 1987వ సంవత్సరంలో ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకున్న రోజు "జూలై 11" సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగుదలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చలనం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో దీనిని ప్రారంభించిందని అన్నారు. అలాగే ప్రస్తుతం ప్రపంచ జనాభా రోజు రోజుకి పెరుగుతున్నారని, దీనివలన భవిష్యత్తు తరాలలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ జనాభా నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా విద్యార్థులు వారి తల్లితండ్రులకు తెలియనివారికి ఇటువంటి ముఖ్యమైన విషయాలను గూర్చి తెలియజేయాలనీ అన్నారు. అనంతరం కాజులూరు సెంటర్‌లో విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అల్లై లక్ష్మి, అల్లై వీలి వీరలక్ష్మి, అల్లై సురేష్ బాబు, అల్లై దొమ్మేటి రాంపండు, శ్రీ కాకతీయ కాలేజ్ కరస్పాండెంట్ చెల్లుబోయిన రాంబాబు, ప్రిన్సిపల్ మెరిగి గంగాధర్, దేగల సత్యనారాయణ, వి శ్రీనివాస్ కాలేజీ సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కరాటేలో శిక్షణ

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడిలో మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినీలకు కరాటేలో శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని స్కూల్ యాజమాన్యం చేపట్టింది. విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని పెంపొందించడానికి, సమాజంలో ఎదుర్కొంటున్న పరిస్థితులపై సంఘటితంగా పోరాడడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ వి.వి.అనీష్ పేర్కొన్నారు. చదువుతో పాటు యోగ, కరాటి శిక్షణ పొందడం వల్ల విద్యార్థులలో ఏకాగ్రత, ఆత్మ స్థైర్యం, పట్టుదల పెరుగుతుందని ఆయన తెలిపారు. మాం టి సోరి స్కూల్లో ఆడపిల్లలకు కరాటే క్లాస్ నిర్వహించడం తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కరాటే టీచర్ లక్ష్మి సంధ్య పాల్గొన్నారు.

గోవాలంక సర్పంచ్‌కు ఎమ్మెల్యే సోదరుడి పరామర్శ

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు మండలం, గోవలంక గ్రామం ఇటీవల ప్రమాదంలో గోవలంక సర్పంచ్ కోరుకొండ సింహాద్రమ్మ భర్త సూరి బాబు మృతి చెందారు. సూరి బాబు కుటుంబ సభ్యులను ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చి బాబు సోదరుడు దాట్ల పృధ్వి, క్లస్టర్ ఇంచార్జ్ మోపూరి వెంకటేశ్వరరావు, తెదేపా నాయకులు నాయకులు చీకట్ల నాగేశ్వరరావు, తాత పూడి నాగేశ్వరరావు, బోయిడి వేణుగోపాల్, మల్రి అశోక్, జూత్తుగ రాజు పరామర్శించారు.

చదువే ఉజ్వల భవిష్యత్తుకు పునాది

విశాలాంధ్ర - అనపర్తి : విద్యార్థులు చక్కగా చదువుకుని తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం రామవరం శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్ కిట్స్ విద్యార్థులకు ఎమ్మెల్యే నల్లమిల్లి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో సుమారు 3.82 కోట్ల విలువ చేసే 15,249 కిట్లు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్య, వైద్య, ఉపాధి, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాభవాని, ఉపాధ్యాయులు, ఎన్‌డిఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభాపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర - రాజానగరం : ప్రపంచ జనాభా పై ప్రతిఒక్కరు తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలని నన్నయ వర్సిటీ బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కొండ్రు సుబ్బారావు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నందు బిఈడి కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ ఆచార్య సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రపంచ జనాభా పై అవగాహన కలిగి ఉండాలని, కాబోయే ఉపాధ్యాయు లుగా సమాజంపై పూర్తి అవగాహన పెంపొందించులని చెప్పారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆర్థిక శాఖ విభాగంసహాయ ఆచార్యులు డాక్టర్ పి.లక్ష్మి నారాయ ణ మాట్లాడుతూ అత్యధిక జనాభా మన భారత దేశం లోనే గుర్తించిందని యుఎన్వో యొక్క జనాభా విశ్లేషణలను వివరించారు. భారతదేశ అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉండిపోయిందని, అందుకు పలు ఉదాహరణలు వివరించారు. సదస్సు అధ్యక్షులు ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి డాక్టర్ ఎం.గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ విద్యదశ నుండే దేశ ప్రగతి కోసం పాటుపడాలన్నారు. అప్పుడే ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెరుగుతుందని, తద్వారా పుట్టిన ఊరికి,దేశానికి మంచి పేరు వస్తుందన్నారు. దీనిలో భాగంగా అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఆచార్యులు డాక్టర్ ఆర్.సాంబశివరావు, డాక్టర్ జి ఎలీషా బాబు, డాక్టర్ వి.రామకృష్ణ, డాక్టర్ జె. రాజమణి, డాక్టర్ ఎన్.సుజాత, డాక్టర్ ఆర్ఎస్. వరహాలదొర, డాక్టర్ కె.ఎస్.రాజేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

మాతృ వందన యోజన పథకం అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : గర్భస్థ శిశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఆర్విఎస్ లక్ష్మి అన్నారు. స్థానిక యుపీహెచ్సీ వైద్య సిబ్బంది, అంగన్వాడీల ఆధ్వర్యంలో పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మీ మాట్లాడుతూ మహిళలు, బాలల చట్టాలపై జూన్ 21 నుండి అక్టోబర్ 4 వరకు వంద రోజులపాటు ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం (పిఎంఎంవివై)లో భాగంగా నాలుగో వారం అవగాహన సదస్సు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్ర మంలో మహిళల చట్టాలపై, బాలల చట్టాలపై అవగాహన కల్పించామని అన్నారు. గర్భస్థ సమయంలో లింగ నిర్ధారణ చేయటం చట్టరీత్యా నేరమని అన్నారు. నిషేధచట్టం, అంశాలపై అవగాహన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూపిహెచ్సి హెచ్వీ ఎస్ విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగారత్నం, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

డబ్బులివ్వకుంటే ఆసరా ఆపేస్తాం...

విశాలాంధ్ర - పెరవలి : అంతా మాయిష్టం అన్న మాదిరిగా నడుస్తున్నారు మండలంలోని కొందరు డ్వాక్రా యానిమీటర్లు. వారికి నచ్చని మహిళలకు చెందిన సంఘాలను డ్వాక్రా విషయంలో అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు ఇటీవల మెండుగా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా గడచిన వై యస్ ఆర్ సిపి ప్రభుత్వంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు అందించిన ఆసరా డబ్బులను మహిళల ఖాతాలకు జమ చేయించినందుకు కొందరు యానిమీటర్లు ఒకొక్కరి నుండి 100 రూపాయలు వసూళ్లు చేశారన్న విషయంపై కొన్ని గ్రామాలలోని మహిళలు వాపోతున్నారు. గట్టిగా నిలదీస్తే వారికి డ్వాక్రా ద్వారా రావాల్సిన ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఇబ్బందులకు గురిచేస్తారన్న భయమూ మహిళలకు లేకపోలేదు ఇదే అలుసుగా తీసుకున్న కొందరు యానిమీటర్లు వసూళ్లు దండిగా చేస్తున్నారని అడిగినంత ఇవ్వకుంటే ప్రభుత్వా పథకాలు ఆపేస్తున్నారని కొందరు మహిళలు వాపోతున్నారు. గురువారం మండలంలో గల కాపవరం గ్రామానికి చెందిన యార్లగడ్డ వరలక్ష్మి అనే మహిళ ఆమెకు రావల్సిన 4వ విడత ఆసరా డబ్బులు రాలేదని విలేఖరులకు తెలిపారు. డ్వాక్రా రుణాలను పొందే సమయంలో యానిమీటర్ అడిగినంత డబ్బులు ఇవ్వకపోవడం వలన వారికి రావలసిన ఆసరా ఆపేసారని ఆమె తెలిపారు. అదే గ్రామానికి చెందిన పెద్దిశెట్టి పుష్పకళ అనే మహిళ ఆమెకు కూడా 4వ విడత ఆసరా ఇవ్వలేదని అడిగితే యానిమీటర్ సరైన సమాధానం చెప్పక పోవడం వలన ఎపియంకు వినతిపత్రంగా అందించామన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈవిషయంపై విచారణ జరిపి వారికి రావలసిన డబ్బులను ఇప్పించాలని కోరారు. ఈవిషయంపై ఎపియం భయ్యే నాగరాజును వివరణ కోరగా. .కాపవరం గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు ఆసరా డబ్బులు వారి ఖాతాలకు రాలేదని రాత పూర్వకంగా గురువారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈవిషయంపై విచారణ జరిపి వారికి చెందిన ఆసరా డబ్బులు అందించే విధంగా చూస్తామన్నారు.

ట్రిపుల్ ఐటీకి ముగ్గురు విద్యార్థులు

విశాలాంధ్ర - కొత్తపేట : కొత్తపేట మండలం చెప్పిడి వారి పాలె హైస్కూల్ చెందిన ముగ్గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అరుణశ్రీ తెలిపారు. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం వారు విడుదల చేసిన ఫలితాల్లో చప్పిడి వారిపాలెం విద్యార్థులు నూక పెయ్యి నవనీత్ నూజివీడు, పప్పుల వెంకట పావని నూజివీడు, కాళ్ళకూరి చైతన్య పార్థు ఒంగోలు క్యాంపస్లకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓలు ఎం హరిప్రసాద్, కే లీలావతి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారిని అభినందించారు.

కొత్త చట్టాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : మహిళా కొత్త చట్టాలపై ఉప్పాడలో గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. కొత్తపల్లి సెక్టార్ సూపర్వైజర్ అనంతలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీలు జూలై 1 నుండి భారత రాజ్యాంగం రూపొందించిన చట్టాలపై మహిళలకు అవగాహన అవసరమని తెలిపారు. బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అలాగే ఉమెన్స్, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు పై అవగాహన కల్పించి ఉప్పాడ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్‌లో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - రాజోలు : ఏపిఎస్ఆర్టీసీ ఎంప్లాయాస్ యూనియన్ 73వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం రాజోలు ఎంప్లయిస్ యూనియన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎస్ భూషణం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఎంఎస్ఆర్ మూర్తి పాల్గొని యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ ద్వారా కార్మికులకు కోసం సాధించిన సంక్షేమ పథకాలు, ప్రయోజనాలను వివరించారు. ఈ యూనియన్‌ను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వి రావు, ఎవిఆర్ నాయుడు, పిఎస్‌పిరావు, జీఎస్ ప్రసాద్, నాగభూషణం, కుమార్, ప్రసాద్, శ్రీనివాస్, ఎండీ నసీమ్ పాల్గొన్నారు.

శ్రీ భారతి నవోదయ కోచింగ్ సెంటర్ నుంచి నవోదయకు మరో ఇద్దరు విద్యార్థులు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఓమ్మంగి శ్రీ భారతీ నవోదయ కోచింగ్ సెంటర్ నుండి మరో ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు, ప్రత్తిపాడు చెందిన పులిగడ్డ మధుప్రియ, ఓమ్మంగి చెందిన శెనంశెట్టి అన్నపూర్ణలు నవోదయలో సీట్లు సాధించారు. ఈ కోచింగ్ సెంటర్ నుండి 15 మందికి కోచింగ్ ఇవ్వగా మొదట విడతలో 5 గురు విద్యార్థులు ఉత్తీర్ణత అవగా, రెండవ విడతలో ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని శ్రీ భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు తెలియజేశారు. ఈ ఇద్దరు విద్యార్థులను శ్రీ భారతి విద్య సంస్థల అధినేత సుంకర వీరబాబు, మరియు శ్రీ భారతి విద్య సంస్థల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

కరెంటు స్తంభాన్ని ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన కడియాల మణికంఠ, ఇజ్జాపురెడ్డి సత్యనారాయణ, కందుల ఠాగూర్, అరవపల్లి శ్రీనివాస్, నలుగురు కలిసి దొడ్డుపట్ల శ్రీను కారులో అతనితో కలిసి పెద్దాపురం వెళ్లి తిరిగి వస్తుం డగా అర్ధరాత్రి సమయంలో కే సూరంపాలెం గ్రామ శివారు చెరువు వద్దకు వచ్చేసరికి కారును నడుపుతున్న దొడ్డిపట్ల శ్రీను కారును వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ అదుపు చేయలేక రోడ్డు పక్కన ఉన్న డివైడర్ను ఢీకొని, పక్కనే ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొనగా, కారులో ఉన్నవారికి బలమైన రక్తపు గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని పెద్దాపురం గవర్నమెంట్ హాస్పటల్‌కి తరలించగా, కడియాల మణికంఠ మృతి చెందాడు. మిగిలిన నలుగురికి బలమైన రక్తపు గాయాలు అయినట్లు కడియాల మణికంఠ అన్నయ్య అయిన కడియాల కిషోర్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నౌదు రామకృష్ణ తెలిపారు.

నదిలో దూకిన వ్యక్తి .. కాపాడిన ఫైర్ సిబ్బంది

విశాలాంధ్ర - కొవ్వూరు : గోదావరిపై నిర్మించిన గామన్ ఇండియా వంతెన పైనుంచి ఒక వ్యక్తి నదిలోకి దూకిన సంఘటన గురు వారం చోటు చేసుకుంది.. వివరాల్లోకి వెళితే అనకా పల్లికి చెందిన చేబ్రోలు వెంకటరమణ మూర్తి అనే వ్యక్తి అనారోగ్య కారణంగా జీవితం మీద విరక్తి చెంది మనస్థాపనతో గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుం దామని కొవ్వూరు గామన్ బ్రిడ్జి పై నుంచి నదులోకి దూకాడు. ఇది గమ నించిన బీట్ కానిస్టేబుల్ ఫైర్ సిబ్బంది కి సమాచారం అందించగా స్పందించి అగ్నిమాపక సిబ్బంది రెస్కి బోర్డు తో సిబ్బంది ప్రకాష్ బాబూ చాకచక్యంగా దూకిన వెంకట రమణను కాపాడి ఒడ్డుకి చేర్చి రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వ్యక్తిని కాపాడిన ఫైర్ మెన్ ప్రకాష్‌ను కొవ్వూరు ఫైర్ ఆఫీసర్ ఏవీఎస్ఎస్ వేణు అభినందించారు.

ఆహారనాణ్యతలో రాజీ పడొద్దు

విశాలాంధ్ర - గోపాలపురం : విద్యార్థులకు నూతన మెనూ చార్ట్ ప్రకారం రుచికర ఆహార పదార్థాలతో పాటు నాణ్యత ప్రమాణాలు కలిగిన విద్యను అందించాలని మండల విద్యాశాఖ అధికారి జి శ్రీనివాసరావు, ఏ ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక విద్యా మందిర్ కేంద్రంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పీ ఎం పోషణ గోరుముద్ద పథకం (మధ్యాహ్న భోజన పథకం) నాణ్యతగా ఉండాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, మెనూ చార్ట్ బోర్డు పాఠశాలలో ఉండాలని తెలిపారు. బడి బయట ఏ ఒక్క విద్యార్థి ఉండకూడదని విద్యార్థుల రోలు పెంచడంలో ఉపాధ్యాయులు టీం వర్క్ చేయాలని కోరారు. యు డైస్, నాడు నేడు పనులు త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థుల ఎకడమిక్ స్టాండర్డ్స్ మెరుగుపరచాలని,డయేరియా, నీటి కాలుష్యము పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, టాయిలెట్లు శుభ్రంగా ఉండాలని, పాఠశాల పరిశుభ్రత మొదలగు అంశాల గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూరం నారాయణరావు, లక్ష్మీ ప్రసాద్, రత్న కుమారి, బోడా వెంకటలక్ష్మి, జయ కుమారి, విజయ్ కుమార్, మోహన్ రావు, కృష్ణ ప్రసాద్, కాకి పోసియ్య, సుబ్రహ్మణ్యం, కెసిహెచ్ సుబ్బారావు పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని ఫరిజల్లిపేట గ్రామ శివారులోని చాగల్నాడు కాలువ వద్ద అనపర్తి రోడ్డుపై గురువారం జరిగిన ప్రమాదంలో లారీ ఢీకొని ఒక యువకుడు మృతి చెందాడు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి రాజానగరం ఎస్సై పవన్ తెలిపిన వివరాలు ప్రకారం మండలం లోని తోకాడ గ్రామానికి చెందిన నల్లమిల్లి సందీప్ (20),అతని మిత్రుడు గండి వీర వెంకట సత్యనా రాయణ తో కలిసి బైకు పై రాజానగరం వచ్చి, తిరిగి వెళు తున్న సమయంలో చాగల్నాడు కాలువ వద్ద ఉన్న రోడ్డు మలుపులో ప్రమాదానికి గుర య్యారు. ఎదురుగా అతి వేగంగా వస్తున్న లారీ వారి బైకును ఢీ కొనడంతో సందీప్ క్రింద పడి పోయాడు. అతని పై నుంచి లారీ దూసుకు పోవ డంతో శరీరంలోని భాగాలు కూడా బయటకు వచ్చి అక్కడికక్కడే మృతి చెందాడు. సత్యనారా యణకు తీవ్రగాయాలవడంతో చికిత్స నిమిత్తం స్థానిక జీఎస్ఎల్ జనరల్ ఆస్పత్రికి తరలించారు. కేసును రాజానగరం ఎస్సై పవన్ దర్యాప్తు చేస్తున్నారు.

ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా వలవల శివరావు ..?

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం ఏరియా(ప్రభుత్వ) హాస్పిటల్ వద్ద ఇన్ పేషెంట్లకి అవుట్ పేషెంట్లకి, వైద్యం చేయించి ఇంటికి పంపించి వాళ్ళకు సదుపాయాలు చేస్తూ ఒక పెద్దాయన మనకు నిత్యం దర్శనం ఇస్తారు. హాస్పిటల్ ప్రాంగణంలో ఎవరికి వైద్యపరంగా ఏ అవసరం వచ్చినా కష్టమొచ్చినా మొదట గుర్తుకు వచ్చేపేరు శివరావు. మీరు ఎవరు ఏ ఊరు అని అడిగ కుండా మీ కష్టం ఏమిటని వైద్యం అయితే డాక్టర్స్ వద్దకు తీసుకువెళ్లి అత్యవసర వైద్యం చేయించటం, బెడ్లు లేకపోతే సంబంధిత సిబ్బందిని వత్తిడి చేసి బెడ్లు ఇప్పించటం డాక్టర్స్ రాసిన మందులు లేకపోతే బయటనుండి రప్పించి ఇవ్వటం కొనుకునే స్తోమత లేకపోతే తానే కొని ఇవ్వటం ఇలా తనను ఆశ్రయించిన వారికి కాదనకుండా సహాయం అందించే గొప్ప దాయాగుణం ఉన్న వలవల శివరావు గురించి తెలియని వారుండరు. అత్యవసర పరిస్థితిలో రోగులకు 39 సార్లు రక్తదానం చేసి వారి ప్రాణా లు కాపాడిన శివరావుని నడిచే దైవంగా కొలుస్తారు రోగులు. అలాగే చాలామంది పేదవాళ్ళకి కడుపు నింపుకోవడానికి మాత్రమే డబ్బులు ఉంటాయి, కానీ వైద్యం చేయించుకోవడం ముఖ్యంగా బీపీ, షుగర్ ఉన్నావారికి టాబ్లెట్లు కొంటానికి డబ్బులు లేక ఇబ్బందులు పడే వారికి, నెలనెల బిపి, షుగర్ టాబ్లెట్ వాళ్ళ ఇంటికి తీసుకుని వెళ్లి ఇస్తారు. అంతే కాకుండా రోడ్డుపక్కన ఎవరైనా స్పృహతప్పి, యాక్సిడెంట్ అయ్యి పడిపోతే వాళ్లని ఆసుపత్రిలో చేర్పించడమేకాకుండా, వాళ్లకి వైద్యం చేయించి కోలుకునేంతవరకు ప్రతిరోజు పర్యవేక్షిస్తూ కోలుకున్న తర్వాత వాళ్ళ ఇంటికి పంపి స్తారు. కరోనా సమయంలో శివరావు ప్రాణాలకు. హాస్పటల్ వద్ద ఉండి కరోనా వ్యాధి తో బాధపడ్డ పేషంట్లకు పేద, ధనిక అని చూడకుండా ఎందరికో టెస్టులు చేయించి ధైర్యం చెప్పి మందులు రాయించి ఇంటికి పంపించేవారు. ముఖ్యంగా కరోనాటైంలో బెడ్లు ఖాళీగా ఉన్నప్పటికీ అత్యవసర వైద్యం కావలసిన కరోనా పేషెంట్లను జాయిన్ చేసుకోవడానికి డాక్టర్లు నిరాకరించడంతో మీడియాతో కలిసి హాస్పిటల్లో ఖాళీ బెడ్ల పరిస్థితి గురించి సాక్షాలతో సహా చూపించి డాక్టర్లతో పోరాడి కరోనా అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర వైద్యం కావల్సిన కరోనా పేషెంట్లకు బెడ్స్ సమకూరేలా చేసి ప్రాణాల్ని సైతం లెక్క చేయకుండా ఆయన యొక్క సేవా గుణాని చాటుకున్నారు.

25సంవత్సరాలు క్రమం తప్పకుండా వారి తల్లిదండ్రుల పేరున వేసవికాలంలో చలివేంద్రం నడిపారు. 39 సార్లు రక్తదానం చేశారు, అలాగే చాలామంది స్నేహితులు చేత ఎంతో మందికి రక్తదానం చేయించారు. 23 సంవత్సరాలు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి క్రమశిక్షణ గల నాయకుడిగా తెలుగుదేశం పార్టీకి ఎన్నో సేవలు అందించారు. 2002 నుంచి 2005 వరకు 3వ వార్డు ప్రెసిడెంట్‌గా, 2005 నుంచి అమలాపురం టౌన్ ప్రచార కార్యదర్శిగాను, అలాగే 2021లో టిఎన్‌టియూసి అమలాపురం నియోజకవర్గం అధ్యక్షుడిగా వివిధ పదవుల్లో సమర్థవంతంగా పనిచేసిన అనుభవం మరియు "23 సంవత్సరాలు హాస్పిటల్ దగ్గర అనారోగ్యంతో బాధపడే వారికి సేవ చేయడంలో సేవా అనుభవం గల "వలవల శివరావును" అమలాపురం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ పదవికి సమర్థుడని పట్టణ ప్రముఖులు మేధావులు అభిప్రాయ పడుతున్నారు.

రైతు బజార్లో బియ్యం విక్రయాలు

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి రైతుబజార్లో గురువారం నుంచి సరసమైన ధరలలో నాణ్యమైన సరు కులు అమ్మకాన్ని ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో ప్రారంభించారు. కంది పప్పు, బియ్యం అమ్మకాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావుకృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర ప్రారంభించారు. బహిరంగ మార్కెట్లో అధికమైన ధరలతో అమ్ముతున్న నాణ్యమైనబియ్యాన్ని, కందిపప్పును సామాన్యులకు అందుబాటులో ఉండే ధరలతో అమ్మకాలు చేస్తున్నాయని, కూచిపూడి రైతు బజార్లో ఏర్పాటు చేసిన ఈ దుకాణంలో కూచిపూడి-పెదపూడి కిరాణా మర్చంట్స్ సహకారంతో అమ్మకాలు ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి దంపతులు, తాసిల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, సివిల్ సప్లై స్. డీ.టీ నాగిశెట్టి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఇస్లావత్.భవాని, వీఆర్వో ఎం కాశీం, రైతు బజార్ ఈవో లంకే బలి చక్రవర్తి, సూపర్‌వైజర్స్ పడవల నరేష్, నందేటిశివ సాయి, మండల తెలుగుదేశం కార్యదర్శి వీరంకి తులసీదాస్, టీడీపీ నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు, మండవ కోటేశ్వరరావు, వెంపటి గోపాలకృష్ణ, తాతా ప్రభాకర్ రావు, భోగాది నాగేశ్వరరావు, ఓరుగంటి నాగరాజు, నిర్వాహకులు, పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి.. ప్రాణ రక్షణ పొందండి

విశాలాంధ్ర- నందిగామ : నందిగామ పట్టణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నుంద్రు విద్యాసాగర్ అధ్యక్ష తన పట్టణంలోని కమ్మ కళ్యాణమండ పం నందు హెల్మెట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా నందిగామ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రియాజ్, పట్టణ సిఐ హనీష్ పాల్గొన్నారు. సివిల్ జడ్జ్ మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ను ఉపయో గించాలని, విధిగా 18 సంవత్సరాలు దాటిన వారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, బండికి సంబంధించిన సి బుక్ ఇన్సూరెన్స్ ఉండాలని సూచనలు చేశారు. పట్టణ సీఐ హనీష్ మాట్లాడు తూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు కనీస అవగాహన ఉండాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల నుండి ప్రాణాన్ని రక్షించు కొనుటకు హెల్మెట్ ఏవిధంగా ఉపయోగ పడుతుందో వాహనదారులకు వివరించారు.హెల్మెట్ ధరించండి ప్రమాదాల సమయంలో ప్రాణ రక్షణ పొందండి మీ పై ఆధారపడ్డ మీ కుటుంబానికి అండగా నిలవండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నందిగామ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రియాజ్, సీఐ హనీష్, బార్ అధ్యక్షులు విద్యాసాగర్, ఎస్సై పండు దొర,ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ సుందర్, సుధీర్ న్యాయవాది ఎక్కిరాల, రవికుమార్ ,కొమ్మినేని మల్లేశ్వరరావు,సీనియర్ విద్యార్థులు, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా బైలాజికల్ సైన్సు ఫోరం ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లా బైలాజికల్ సైన్సు ఫోరం ఏర్పాటైయింది. విజయవాడ గవర్నర్‌పేలోని సీవీఆర్ ఎంసీ హై స్కూల్ ప్లస్ పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయుల సమావేశం గురువారం జరిగింది. సైన్సు బోధన, ప్రయోగాలు, సమస్యలు, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం నూతన కమిటీని ఎంపిక జరిగింది. గౌరవ అధ్యక్షులు: డాక్టర్ వీటీఆర్ నెహ్రూ, అధ్యక్షులు: డాక్టర్ మామిడి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు: ఎస్ఎన్‌వీ.జయలక్ష్మి, ఏ.హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి: వై. నాగరామారావు, కోశాధికారి: సీహెచ్ రఘుపతిమ్మ, ఎం.లింగారెడ్డి, కార్యదర్శులు: వై.ఏడుకొండలు, షేక్ ఎం వలి, షేక్ ఖుద్దూస్,సీహెచ్ శివ, ఎస్.అవని,రాధ, టి. శ్రీదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వనమాడి

సీజనల్ వ్యాధులపై అవగాహనా ర్యాలీ

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు) పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, అతిసార, డెంగీ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్థానిక మెయిన్ రోడ్‌లోని సూపర్ బజార్ నుంచి జగన్నాథపురం వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సూపర్ బజార్, మసీద్ సెంటర్, గ్లాస్ హౌస్, గోల్డ్ మార్కెట్ సెంటర్ మీదుగా జరిగిన ఈ ర్యాలీని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే అనేక వ్యాధు లను నియంత్రించవచ్చున న్నారు. నగరపాలక సంస్థ ద్వారా మెరుగైన పారిశుధ్య నిర్వహణ చేస్తున్నప్పటికీ ప్రజలు కూడా చైతన్యవం తులై తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని ఎమ్మెల్యే సూచించారు. కొబ్బరి బొండాల వ్యర్థాలు, వర్షపు నీరు, నిలువ నీరు వల్ల కూడా దోమలు వృద్ధి చెంది అనేక వ్యాధులకు కారణమవు తాయన్నారు. అందువల్ల ప్రజలు తమ నివాసాల వద్ద చెత్తను, నిల్వ నీటిని ఉండకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వైద్యుల సూచనలను పాటిస్తూ, కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, వేడిగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఒకప్పుడు తమ ప్రభుత్వ హయాంలో ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు దోమలపై దండయాత్ర కార్యక్ర మాన్ని కాకినాడ నుంచే శ్రీకారం చుట్టారని, ఆ సమయంలోనే ప్రజల్లో ఎంతో అవగాహన వచ్చిందని వనమాడి పేర్కొన్నారు. నగరాన్ని దోమల రహిత కాకినాడగా తీర్చి దిద్దడం లో నగర పాలక సంస్థ అధికారులతో పాటు డ్వాక్రా సం ఘాలు, అంగన్వాడీలు, ఇతర ఉద్యోగులు సమిష్టిగా పనిచేయాలని కోరారు.

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటరావు మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు పాటిస్తే అతిసార, డెంగీ వంటి వ్యాధులు దరిచేరవన్నారు. ప్రజల్లో చైతన్య వంతులై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్య జాగ్రత్తలు పాటించడం ముఖ్యమన్నారు. అతిసార, సీజనల్ వ్యాధుల ప్రభావం కనిపిస్తే నగరపాలక సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 1800 4255 990ను సంప్ర దించవచ్చునని, ఈ నెంబర్ నిరంతరం పనిచేస్తుం దని చెప్పారు. ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి నాగేశ్వర నాయక్, నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి సత్య కుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, ఎంహె చ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, ఈఈ మాధవి, సిటీ మిషన్ మేనేజర్ వెంకట రాజు, నగర టిడిపి అధ్యక్షుడు వీరు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆర్‌పిలు, సిఓలు ఏఎన్ఎంలు ఆశావర్కర్లు, అంగన్వాడీలు హాజరయ్యారు.

ఆడా చైర్మన్ "తాడి" కేనా ...!

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం అర్బన్ డవలపమెంట్ అథారిటీ చైర్మన్ పదవి పందేరం కోనసీమ రాజకీయ వర్గాల్లో ప్రకం పనలు సృష్టించింది. ఈ పదవి కోసం ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చి బాబు అండదండలతో రంగంలో దిగిన దివంగత నాయకుడు తాడి తాతారావు తనయుడు సీనియర్ టిడిపి నాయకుడు తాడి నరసింహారావు కు బలమైన మద్దతు ఉన్నట్లు తెలుస్తోంది. కోనసీమలోని ఐదుగురు ఎమ్మెల్యేలలో నలుగురు ఒక కీలక ప్రజా ప్రతినిధి ఆయనకు మద్దతుగా లేఖలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒక ఎమ్మెల్యే లేఖ రావాల్సి ఉండగా బుధవారం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుతో కలిసి వెళ్లి అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు లేఖలను దాఖలు చేసారు. దీనితో అర్బన్ దేవలపమెంట్ అథారిటీ చైర్మన్ పూర్తిగా తాడి నరసింహారావు ఖాతాలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా రంగంలో ఉన్న మరో నాయకుడు మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్ తనకున్న మార్గాల్లో ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇటీవల రాజకీయాల్లో చక్రం తిప్పిన ఒక యువనాయకుడు ఒక కీలక ప్రజాప్రతినిధి ఒక పారిశ్రామిక వేత్త అందండలతో మెట్ట ప్రాంతానికి చెందిన సీనియర్ ఎమ్మెల్యే సహకారంతో రాష్ట్రంలో ద్వేతీయ శ్రేణ కీలక ప్రజా ప్రతినిధి ద్వారా గణేష్ వేగంగా పావులు కదుపుతున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే ఇటీవల గణేష్‌ని విభేధించిన గణేష్ వ్యతిరేక వర్గం తాజాగా కోనసీమ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి అల్లాడి స్వామి నాయుడును తెరమీదకు తెచ్చినట్లు సమాచారం. అయితే పరిస్థితిని ముందే ఊహించి వేగంగా పావులు కదిపిన దాట్ల బుచ్చిబాబు ఇతర ఎమ్మెల్యేలు కీలక ప్రజా ప్రతినిధి లెటర్లు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు సమర్పించారు. దీనితో అర్బన్ డవలోప మెంట్ అథారిటీ చైర్మన్ పదవి పందేరం రసకందాయంలో పడింది. అమలాపురం లో మున్సిపల్ చైర్మన్‌గా అసమాన్యమైన అభివృద్ధి చేసిన చిక్కాల గణేష్‌కి చైర్మన్ పదవి ఇవ్వాలని పలువురు ఆయనకు మద్దతుగా ఉండగా ఇతర ఎమ్మెల్యేలతో పాటు ముమ్మిడివరం నియోజకవర్గ నాయకులు అంతా తాడి నరసింహారావుకు వరుస కడుతున్నారు. జిల్లా కార్యదర్శి అల్లాడిని తెరమీదకు తెచ్చినా ఆయన పావులు కదుపుతున్నా ఆనవాళ్లు కనిపించటం లేదు రోజుకో మలుపు తిరుగుతున్న ఈ వ్యవహారం ఎటు తిరుగుతుందో!

పీహెచ్‌సీ సిబ్బంది ర్యాలీ

విశాలాంధ్ర- తాళ్లపూడి: ప్రపంచజనాభా దినోత్సవం సందర్భంగా తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం. వెంకటేస్వరరావు ఆధ్వర్యంలో పిఎచ్‌సి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా హెల్త్ ఎడ్యుకేటర్ పి. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం అని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేస్వరరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు వద్దు అని బాల్య వివాహాలు వలన ఆరోగ్యసమస్యలు తలెత్తు తాయి అని ప్రజలు సహకరించి బాల్య వివాహాలు జరగకుండా చూడాలి అని కోరారు.

రైతు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - యానం : యానాం దరియాలతిప్ప రైతు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీ వంగా ఎన్ను కున్నారు. సంఘం అధ్యక్షునిగా తిరు కోటి భైరవమూర్తి, ఉపాధ్యక్షుడిగా వాకపల్లి సుబ్బారావు, కోశాధికారిగా సబ్బతి లోకేశ్వరరావు, కార్యదర్శిగా మట్టా రాంబాబు, సహాయ కార్యదర్శిగా సబ్బతి రాం బాబు, సభ్యులుగా కోరుకొండ అప్పన్న, యర్ల లోవరాజులు గురువారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యానం శాసన సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను, పరిపాలనాధికారి ముని స్వామి, ప్రజా పనుల శాఖ ఇఇని కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మోకా బుజ్జి, మెల్లం చిన్నా, కర్నీడి అప్పారావు బుజ్జి, కోప్పనాతి రాంబాబు పాల్గొన్నారు.

మానవతా సంస్థను మరింత అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండల మానవత నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం దేవరపల్లి శ్రీ కేశిరాజు సీతారామయ్య ఇంటి వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల మానవత అధ్యక్షులు ఈదుపుగంటి నాగే జీవేశ్వ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు తాడేపల్లి మోహన్ రావు హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవత సంస్థ అత్యున్నత సేవ సంస్థ ఈ సంస్థలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వంగా ఉన్నది ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలలో పాల్గొని సంస్థని అభివృద్ధి చేయవలసిందిగా కోరారు. రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ మానవత సంస్థ ద్వారా జిల్లాలో ఏలూరు, హనుమాన్ జంక్షన్ ఇతర ప్రాంతాల నుండి అనాధ పార్థీవదేహాల్ని శాంతి రథంలు ద్వారా కొవ్వూరు గోదావరి తీరంలో దహన సంస్కారాలు నిర్వహించినందుకు నాకు మా ఆధ్యాత్మిక బృందానికి ఎలకట్టలేని తృప్తి నిచ్చినది. జీవితం ధన్యమైందని తెలియజేశారు. అతిథులుగా హాజరైన జిల్లా కన్వీనర్ లు వానీ బోయిన చంద్రయ్య ,కేశిరాజు రాజకుమార్ లు దేవరపల్లి శాఖలో సభ్యులు సంఖ్య పెంచి పలు సేవా కార్యక్రమం నిర్వహించి మానవత సంస్థ ముందుకు నడిపించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు తాడేపల్లి మోహన్ రావు నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు.

దేవరపల్లి మండలం నూతన మానవత కార్యవర్గం అధ్యక్షులు కురిశెట్టి రామరాజు, కార్యదర్శి ఉప్పల అయ్యప్ప, కోశాధికారి తీగల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఆచంట సుభాష్ చంద్రబోస్, జాయింట్ సెక్రెటరీ పోతుల కాశీ విశ్వ నాదం, కార్యవర్గ సభ్యులు పచ్చ రాంగోపాల్, సుంకవల్లి వెంకట రామారావు, కరుటూరి పానయ్య, నున్న శివరామకృష్ణ, ప్రమాణ స్వీకారం చేసినారు ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల మానవత కో చైర్మన్ పప్పు వెంకట రామారావు, సభ్యులు ఎలమటి సత్యనారాయణ, అడ్వకేట్ కెసిరాజు అరవింద్, తదితర మానవత సభ్యులు పాల్గొన్నారు.

పొగాకు సాగుకు ఆధునిక పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: పొగాకు రైతులకు పొగాకు శాస్త్రవేత్తలకు టిఐఐ సంస్థ అవార్డులు ఇవ్వటం ఎంతో అభినందనీయమని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. దేవరపల్లి కరుటూరి ఫంక్షన్ హాల్ లో బుధవారం టీఐఐ సంస్థ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమానికి టీఐఐ సంస్థ డైరెక్టర్ శరత్ టాండన్ అధ్యక్షతవహించి సమావేశం లో పాల్గొన్నారు ఈ సందర్భం గా పురందేశ్వరి మాట్లాడుతూ పొగాకు సాగులు రైతులు ఆధునిక పద్ధతులు పాటిం చాలని అన్నారు. ముఖ్యంగా ఉత్పత్తి ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు సిటీ ఆర్ ఐ శాస్త్రవేత్తలు అధిక దిగుబడి నిచ్ వంగడాలతో పాటు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకునే ప్రయోగాలు చేపట్టాలని తెలిపారు. తగ్గించుకునే ప్రయోగాలు పొగాకు సాగులో ఎస్‌ఓపి ఎరువుకు ప్రత్యామ్నా యంగా ప్రయోగాలు చేపట్టా లని అన్నారు. గత 60 సంవ త్సరాల నుండి పొగాకు సేద్యం ఒకే భూమిలో చేయటం వలన భూమి భౌతిక పరిస్థితి మారి పోతుందని అన్నారు. భావితరాల వారికి మంచి వ్యవసాయ భూమి అందించవలసిన బాధ్యత సిటీఆర్‌ఐ శాస్త్రవేత్తలపై ఉందని పురం దేశ్వరి పేర్కొన్నారు. భారతదేశంలో పొగాకు ఎగు మతి రెండువ స్థానంలో ఉందని ఇది గర్వించదగ్గ విష యం అన్నారు. పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ భారత దేశంలో పండించే పొగాకుపై దుష్ప్రచారం చేస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన పొగాకు ఉత్పత్తి చేయాలని రైతులను కోరారు ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ మాట్లా డుతూ తమ లోక్సభ నియోజకవర్గ పరిధిలో పొగాకు పామా యిల్ రైతులు ఎక్కువగా ఉన్నారని వారి సమస్య లకు తాను వంతు కృషి చేస్తానని తెలిపారు గోపా ల్పూర్ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లా డుతూ తమ నియోజకవర్గ పరిధిలో దేవరపల్లి లో అవార్డు ప్రధాన ఉత్సవం నిర్వహించడం ఆనందిం చదగ్గ విషయం అన్నారు. పొగాకు రైతు సమస్య లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తానని తెలిపారు. అదేవిధంగా పోలవరం ఎమ్మెల్యే చిరు బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 13 మంది పొగాకు రైతులను ముగ్గురు శాస్త్రవేత్తలను అవార్డులతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పలు పలు పొగాకు రైతులు సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో పొగాకు బోటు వైస్‌చైర్మన్ వాసు బాబు సిటీఆర్‌ఏ డైరెక్టర్ మాగంటి శేషు మాధవ్ పొగాకు బోర్డు కార్యదర్శ వేణు గోపాల్ ఐటీసీ జిపిఐ కంపెనీల ప్రతినిధులు పొగాకు రైతులు కరుటూరి శ్రీనివాసరావు ,శేషగిరి రావు వరహాల చౌదరి సాయిబాబా పాల్గొన్నారు.

బిడ్డ, బిడ్డకు మధ్య 3 సంవత్సరాలు వ్యవధి ఉండాలి

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కెవి నరేష్ ఆధ్వర్యం లో ర్యాలీ, సిబ్బందికి మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కెవి నరేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం "తల్లి మరియు బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమ యంలో గర్భధారణ, బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం "అనే థీమ్, "కుటుంబ ప్రణాళిక అనేది అభివృద్ధి చెందిన భారత దేశానికి కొత్త గుర్తింపు మరియు దం పతులకు గర్వకారణం "అనే స్లోగన్‌తో కార్యక్రమం చేయడం జరిగింది అని, తల్లి మరియు బిడ్డ ఆరోగ్యంగా ఉండాలి అని, చైల్డ్ మ్యారేజ్‌లు చేయవద్దని, తాత్కాలిక మరియు శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని, తల్లి దండ్రులు బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం 3 సంవత్సరాలు ఎడం పాటించాలి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బి సురేంద్ర, హెల్త్ సూపెర్వైసర్స్ రూతమ్మ, చెల్లారావు, ఈశ్వరమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జనాభా పెరుగుదల మానవ మనుగడకు ప్రశ్నార్థకం

విశాలాంధ్ర - ముమ్మిడి వరం : పర్యావరణం, అభివృద్ధికి ఆటంకాలు జనాభా పెరుగుదలే మూల కారణమని అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ భరత లక్ష్మి పేర్కొన్నారు. ముమ్మిడివరం పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంజీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ కట్టా శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అడిషనల్ డీఎం అండ్ హెచ్వో భరత లక్ష్మి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా భారతదేశ జనాభా అధికంగా ఉందని, జనాభాను తగ్గించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు. జనాభా పెరిగే కొద్దీ మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆమె తెలియజేశారు. అదేవిధంగా జనాభా పెరు గుదల కారణంగా చోటు చేసుకుంటున్నటువంటి ఆందోళనలు, వాటిని పరిష్కరించడం మొదలైన విషయాలను ప్రతి ఒక్కరు అవగాహన కల్పిం చుకోవడంతో పాటు మన భూమిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా కుటుంబ నియం త్రణ పాటించాలని, బాల్య వివాహలు తగ్గించుకోవాలని చిన్న వయసులో వివా హం చేసుకుంటే జనాభా పెరుగుదలకు ఆస్కారం ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కిరణ్, రామరాజు, భానుప్రసాద్, చంద్రరావు, దుర్గాప్రసాద్, వెంకటేశ్వరరావు, పీపుల్ సర్వీస్ ఆర్గనై జేషన్ సంస్థ ఉపాధ్యక్షుడు ఎం శివకుమార్, కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో మన వార్డు.. మన శుభ్రత..

విశాలాంధ్ర - కొవ్వూరు : వైకాపా ఆధీనంలో ఉన్న మున్సిపాలిటీ పారిశుధ్యంపై నిర్లక్ష్యత వహించడంతో తామే రంగంలోకి దిగి పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచాలని నిర్ణయించినట్లు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు దేగల రాము తెలిపారు. దీనిలో భాగంగా కొవ్వూరు టౌన్ రెండవ వార్డ్ అభ్యాస స్కూల్ రోడ్డు నందు రోడ్డుప్రక్కన చెత్తా చెదారులతో పేరుకుపోయిన చెట్లు చేదారాలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ అధ్యక్షులు దేగల రాము , జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంగుమళ్ళ స్వామి, జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ నాయకులు పోలిశెట్టి శివ పాల్గొన్నారు.

ముగిసిన డిప్లమో ప్రాక్టికల్ పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠం లో జరుగుతున్న రెండు సంవత్సరాల డిప్లమో కోర్స్.ప్రాక్టికల్ పరీక్షలు గురువారంతో ముగిశాయి. ఈ విషయాన్ని ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ వెల్లడించారు. సోమవారం (8వ తారీకు) నుంచి జరుగుతున్న ఈ పరీక్షల్లో 30 మంది విద్యార్థులు హాజరైనారు. ఈ పరీక్షల నిర్వహణ అధికారిగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం (హైదరాబాద్) డిపార్ట్మెంట్ ఆఫ్ డాన్స్ లెక్చరర్ (ఫ్యాకల్టీ) డాక్టర్ విజయపాల్ పాత్‌లోత్. వ్యవహరించారు. ఆ విద్యార్థులకు నట్టువాంగం పై వైస్ ప్రిన్సిపాల్ గా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింత రవి బాలకృష్ణ,గాత్రంపై టీచింగ్ అసిస్టెంట్ డాక్టర్ వేదాంత వెంకట దుర్గా భవాని, మృదంగంపై టీచింగ్ అసిస్టెంట్ పసుమర్తి హరనాథశాస్త్రి సహకరించారు.

ట్రిపుల్ ఐటీకి ముగ్గురు ఎంపిక

విశాలాంధ్ర-పమిడిముక్కల: చోరగుడి ఉన్నత పాఠశాల నుంచి ట్రిపుల్ ఐటీకి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం నాదేళ్ళ ప్రసాద్ గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు పొందిన పరసా రాజశ్రీ(ఒంగోలు) ఎ.నిహారిక(శ్రీకాకుళం జిల్లా) కె.శరణ్య (ఒంగోలు) ట్రిపుల్ ఐటీ లో ఎంపికైనట్లు తెలిపారు. కాగా కపిలేశ్వరపురం పాఠశాల నుండి కొడాలి హేమకృష్ణ ఎంపికైనట్లు ప్రభాకర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.